


కలెక్టరేట్ కార్యాలయం

◆ ఇరుకు గదుల్లో జిల్లా కార్యాలయాలు ◆ జిల్లా అధికారుల నియామకాలు లేవాయే ◆ కార్యాలయాల్లో ఫర్నీచర్ లేదు.. భవనాలూ అంతంతే ◆ కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు, నివాసాల్లోనే సౌకర్యాలు ◆ జిల్లా ఏర్పాటుతో చేతులు దులుపుకున్న వైసీపీ పాలకులు ◆ 2025లో జిల్లాకు సరికొత్త వెలుగులపై పల్నాడువాసుల ఆశలు



కమ్యూనిటీ హాల్‌లో జిల్లా పంచాయతీ కార్యాలయం

రెండున్నరేళ్లైనా అరకొర వసతులే

కష్టంగా... కార్యకలాపాలు

నూతనంగా జిల్లా ఏర్పాటు చేస్తున్నాం.. ఇకపై అభివృద్ధి దిశగా పరుగే పరుగు.. ఉపాధి అవకాశాలకు కొరతే ఉండదు.. ఉద్యోగులకు వసతులతో పాటు సమీకృత కలెక్టరేట్ నిర్మాణం చేస్తాం.. ఇలా వైసీపీ పాలకులు అరచేతిలో వైకుంఠం చూపించారు.. 2022 ఏప్రిల్‌లో జిల్లా ఏర్పాటు జరిగితే కాలగమనంలో రెండు కొత్త ఏడాదులు గడిచిపోయాయి. కానీ నాటి పాలకులు చెప్పిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోకపోగా అనేక బాలారిష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. కనీసం జిల్లా కేంద్రంలో ఏర్పాటైన కార్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనపై కూడా గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. జిల్లా ఏర్పాటుతో చేతులు దులుపుకుందే తప్ప జిల్లాకు కావాల్సిన హంగులు సమకూర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం కొలువుదీరడంతో జిల్లా ఏర్పాటు నుంచి ఉన్న అనేక ఇక్కట్లకు తెరపడనుందని ప్రజలు ఆశిస్తున్నారు. త్వరలోనే 2025లోకి అడుగు పెట్టనుండడంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రెండున్నరేళ్లు గడిచినా.. జిల్లాలో పరిపాలన ఇంకా గాడిలో పడలేదు. నరసరావుపేట కేంద్రంగా పూర్తిస్థాయిలో కార్యకలాపాలు జరగడం లేదు. కార్యాలయాల్లో కనీస వసతులు లేక ఉద్యోగులు ఇక్కట్లు పడుతున్నారు. కలెక్టరేట్, పోలీసు కార్యాలయం, కలెక్టర్, ఎస్పీ నివాసాలకే వసతులు పరిమితమయ్యాయి. ఇతర కార్యాలయాలకు నేటికి కనీసం ఫర్నీచర్ కూడా సరఫరా చేయలేదు. కార్యాలయాలకు కనీస వసతులు లేకపోవడంతో ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిధుల కేటాయింపు, అధికారుల నియామకాలను ప్రభుత్వం విస్మరించింది. ఒక్కో అధికారి రెండు పోస్టులను నిర్వహిస్తున్నారు. కొత్త జిల్లా ఏర్పాటుతో పరిపాలన అందుబాటులోకి వస్తుందని ఆశ పడిన జిల్లా ప్రజానీకం జరుగుతున్న పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ ఎప్పటికో..

ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి గత ప్రభుత్వం ఆమోదం తెలిపినా నిధులు విడుదల చేయలేదు. ప్రస్తుతం కలెక్టరేట్ ఉన్న ప్రాంతంలోనే 25 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. రూ.100 కోట్లతో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికను రూపొందించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ మంజూరైన స్థలంలో ఎక్కడపడితే అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇంటిగ్రేటెడ్ ప్రణాళిక అమల్లోకి వస్తే ఇప్పటికే జరిగిన నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుంది. దీనివల్ల నిర్మాణాలకు వెచ్చిస్తున్న నిధులు నిరుపయోగమవుతాయని చెప్పవచ్చు.

ఆయుధాలు భద్రపరిచే వసతి లేదాయె..

శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర వహించే పోలీసు శాఖకూ వసతులు లేవు. కనీసం ఆయుధాలు భద్రపరిచే వసతి లేదు. గుంటూరులోనే ఆయుధాలు ఉంచాల్సిన పరిస్థితి. జిల్లాలో ఎక్కడైనా పెద్దసంఘటన జరిగితే జిల్లా కేంద్రం నుంచి బలగాలను పంపించే సౌకర్యం కూడా లేదు. అత్యవసర పరిస్థితుల్లో రాత్రి వేళ జిల్లా కేంద్రంలో పోలీసులు బస చేసే అవకాశం కూడా లేదు. ఒక్క ఎస్పీ కార్యాలయానికే వసతులు ఉండగా ఇతర పోలీసు కార్యాలయాలు నిర్వహించే పరిస్థితులు లేవనే చెప్పాలి. కనీసం పోలీసు డ్రిల్ చేసుకునే సౌకర్యం కూడా లేదు. ఎస్పీ, ఏఎస్పీ కార్యాలయాలు మినహా ఇతర ఆఫీసులు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదు. ఏఆర్‌కు సంబంధించి కొందరు ఇప్పటికీ గుంటూరు నుంచి వచ్చి పోతున్నారు. డీసీఆర్‌బీ, ఎస్‌బీకి సంబంధించి కూడా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు జరగడంలేదు. పోలీసు పరేడ్ గ్రౌండ్‌కు స్థలం కేటాయింపు రెండేళ్లుగా కాగితాలకే పరిమితమైంది.

భవనాలు లేక అవస్థలు

ప్రైవేట్ భవనాల్లో కొన్ని కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. ప్రభుత్వం నిర్ణయించిన అద్దె సరిపోక అధికారులు సొంతంగా అద్దె చెల్లిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయం ఉన్న భవనంలోనే జేసీ, డీఆర్‌వో, సర్వే, సీపీవో కార్యాలయలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయాలకు పూర్తిస్థాయిలో వసతులు ఇంకా కల్పించలేదు. వ్యవసాయ శాఖ కార్యాలయాలను ఆర్‌బీకే, సచివాలయం, విలేజ్ క్లినిక్ భవనాల్లో ఏర్పాటు చేశారు. దీంతో క్లినిక్‌లో రోగులకు వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. డీపీవో కార్యాలయాన్ని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నారు. చాలీచాలని గదుల్లో వీటిని నిర్వహిస్తున్నారు. కార్యాలయాలకు కనీస వసతులు లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కార్యాలయాలు ఇంకా గుంటూరు నుంచే నిర్వహిస్తున్నారు.

ఇంకా జరగని నియామకాలు

జిల్లా ఏర్పాటై రెండున్నరేళ్లు గడచినా జిల్లా అధికారుల నియామకాలు ఇంకా జరగలేదు. జిల్లా అధికారుల పోస్టులను మంజూరు చేసిన ప్రభుత్వం నియామకాలను విస్మరించింది. ఇంజనీరింగ్‌కు సంబంధించిన శాఖల్లో ఈఈ స్థాయి అధికారే ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్నారు. ఏపీడీలే పీడీలుగా ఉన్నారు. డీఎల్‌పీవోనే డీపీవోగా విధులు నిర్వహిస్తున్నారు. ఇలా ఒక అధికారి రెండు పోస్టులను నిర్వహించాల్సి ఉండటంతో వారు ఏ ఉద్యోగానికీ న్యాయం చేయలేకపోతున్నారు. కొందరు అధికారులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నా ఇంకా గుంటూరులోని ప్రధాన కార్యాలయాల నుంచే జీతాలు తీసుకుంటున్నారు.

ప్రగతి పనులు అమల్లోనూ వెనుకంజ

ప్రగతి పనులు అమలు కూడా జిల్లా వెనుకబాటులో ఉంది. కొత్త జిల్లాల్లో అభివృద్ధి చూస్తే పల్నాడు జిల్లా వెనకబడి ఉన్నట్లు ప్రగతి నివేదికలు తెలియజేస్తున్నాయి. జలజీవన్ పథకం అమలులో జిల్లా రాష్ట్రంలో చిట్టచివరి స్థానంలో ఉంది. తాగు, సాగు నీటి ప్రాజెక్టులు పూర్తిగా నిలిచిపోయాయి. ఏ ఒక్క పథకంలోనూ పురోగతి లేదు. బుగ్గవాగు సామర్థ్యం పెంపు కాగితాలకే పరిమితమైంది. పల్నాడు వాటర్‌గ్రిడ్, గోదావరి జలాలు సాగర్ కుడి కాల్వకు తరలించే పథకం, వరికపూడిశెల, తంగెడ, మాచవరం ఎత్తిపోతల పథకాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉన్నాయి.

పెద్దఎత్తున అక్రమ మైనింగ్

జిల్లాలో మైనింగ్ మాఫియా, రేషన్ రాబందులు, గ్రానైట్ రవాణా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. జిల్లా అంతటా ఎక్కడ పడితేఅక్కడ అక్రమ మైనింగ్ యథేచ్ఛగా సాగుతోంది. అధికార పార్టీ అండతో సహజవనరులు కొల్లగొడుతున్నారు. చివరకు కృష్ణానదిని కూడా అక్రమార్కులు వదలడంలేదు. గ్రానైట్ అక్రమ రవాణా జీరోపై జిల్లా మీదగా పెద్దఎత్తున సాగుతోంది. కొందరు ప్రజాప్రతినిధులు ఈ అక్రమ రవాణాకు సహకరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సున్నం రాయి అక్రమ తవ్వకాలు కూడా యథేచ్ఛగా జరుగుతున్నాయి. మట్టి దందా గురించి అయితే ఇక చెప్పనవసరం లేదు. ప్రతీ నెల ప్రభుత్వం రూ.10 నుంచి 15 కోట్లు వరకు ఆదాయాన్ని కోల్పోతున్నట్లు అంచనా.


శిథిల భవనంలో డీపీవో కార్యాలయం


వ్యవసాయ కార్యాలయం ఏర్పాటుతో ఆరుబయటే విధులు నిర్వహిస్తున్న విలేజ్ క్లినిక్ వైద్య సిబ్బంది


జిల్లా సరఫరా అధికారి కార్యాలయంలో ఊడిపోయిన శ్లాబ్ పెచ్చులు

సమాజం బాగుంటేనే సంతోషం

సంపాదన కన్నా సమాజహితానికి ప్రాధాన్యమివ్వాలి

ఆధునిక కోర్సులతో పాటు సంప్రదాయ కోర్సులను ప్రవేశపెట్టాలి

సోషల్ మీడియా కార్యకలాపాలు మాతృభాషలో సాగించాలి

వర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘ సమావేశంలో జస్టిస్ ఎన్.వి.రమణ

పెదకాకాని, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమాజం సంతోషంగా ఉంటే మనం కూడా బాగుంటామని.. ఆనందమయ జీవితాన్ని గడుపుతామని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం వర్సిటీలోని డైక్‌మన్ ఆడిటోరి యంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ రమణ మాట్లాడుతూ సమా జంలో అల్లర్లు, గొడవలు, కొట్లాటలు ఉంటే మనం సుఖమైన జీవితాన్ని గడపలేమన్నారు. ధన సం పాదన ముఖ్యమైనా దానికన్నా సమాజ హితానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మాతృ భాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మనలోని భావాలను మాతృ భాష ద్వారా వ్యక్తపరిస్తే అందులో కనిపించే భావోద్వేగం సరైన క్రమంలో చెప్పగలుగుతామన్నారు. నేటి రోజుల్లో అధికంగా వినియోగిస్తున్న సోషల్ మీడియా ద్వారా కూడా మన మాతృభాషలోనే కార్యకలాపాలు సాగిస్తే మాతృభాషకు పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా మాతృ భాషను మరువరాదన్నారు. మాతృభాషతోపాటు ఇతర భాషలను కూడా అభిమానించాలని చెప్పారు. కోర్సులు పూర్తి కాగానే విద్యార్థులు ఉద్యోగాలతో బయటకు వెళ్లాలనే ఆలోచనతో ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఫార్మసీ వంటి ఆధునిక కోర్సుల అభివృద్ధి వైపు వర్సిటీలు ఉన్నాయన్నారు. ఆధునిక కోర్సులతో పాటు సంప్రదాయ కోర్సులు కూడా ఎంతో ముఖ్యమన్నారు. అందులో తెలుగు, సంస్కృతం, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ వంటి సంప్రదాయ కోర్సులపై దృష్టి సారించాలని సూచించారు. తాము చదువుకునే రోజుల్లో అల్లర్లతో కూడిన ఆటపాటలు ఉన్నాయి కానీ ర్యాగింగ్ లేదన్నారు. రేకుల షెడ్లలో నాడు తరగతులు జరిగేవని, ఇప్పుడు విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉండాలని ఆ నాయకత్వ లక్షణాలు వ్యక్తిగత హోదాని వ్యక్తిత్వాన్ని పెంపొందించేలా ఉండాల న్నారు. ఆ లక్షణాలు ఇతరులపై, ఇతర వ్యాపకా లపై ఉండకూడదని సూచించారు. విద్యార్థి నాయకులుగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాము ఎక్కువ సమయం కేటాయించినట్లు గుర్తుచేసుకున్నారు. అధ్యాపకులు తమతోస్నేహంగా సోదరభావంతో ఉండే వారన్నారు. విద్యార్థి జీవితం ఎంతో మధురమైందని వివరిం చారు. విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాలను నెరవేర్చుకునే క్రమంలో కృషి, పట్టుదల, అంకిత భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వృత్తి పట్ల నిబద్ధత ఉంటే ఏ రంగంలోనైనా రాణించవ చ్చన్నారు. ఇన్‌చార్జి వీసీ ఆచార్య కే.గంగాధరరావు మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిదన్నారు. ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జి రిజి స్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఆచార్య జీవీఎస్ఆర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ ఎన్.వి.రమణను సత్కరిస్తున్న ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు తదితరులు

క్రీడాకారులకు ప్రోత్సాహకాలు పెంచిన ఘనత కూటమిదే..
● శాప్ చైర్మన్ రవినాయుడు
6

శిలలపై.. శిల్పాలు
● దుర్గి శిల్పం.. ఖండాంతర ఖ్యాతి
● 12వ శతాబ్దంలోనే శిల్పకళకు బీజం
● స్వదేశీ శిల్పకళకు ప్రాచుర్యం తెస్తోన్న శిల్పులు
8



తగ్గింది.. తప్పులున్నాయి

● భూ సమస్యలపై అర్జీల వెల్లువ ● 12,347 అర్జీల్లో ఇప్పటికి 976 పరిష్కారం ● మూడు జిల్లాలు.. 660 రెవెన్యూ సదస్సులు ● సమస్యల పరిష్కారంపై అధికారుల్లో తాత్సారం ● నీరుగారి పోతోన్న కూటమి ప్రభుత్వ ఉన్నతాశయం



బొల్లాపల్లి : గండిగనుమలలో రెవెన్యూ సదస్సులో రైతులతో అధికారులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

విస్తీర్ణం తగ్గింది.. సరిహద్దుల్లో తేడాలున్నాయి.. సర్వే నెంబర్లల్లో అయోమయం.. ఆన్‌లైన్‌లో తప్పులు.. ఏ ప్రాంతంలో చూసినా భూ వివాదాలే.. ఇలాంటి భూ సమస్యలపై యజమానులు అర్జీలతో రెవెన్యూ కార్యాలయాలు, గ్రామసభలకు బారులు తీరుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో మరింతగా పెరిగిన భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది. అయితే సదస్సుల లక్ష్యం అంతగా నెరవేరడంలేదని పరిష్కారమైన అర్జీలను చూస్తే తెలుస్తోంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన సదస్సుల్లో బాధితులు 12,347 అర్జీలను అందజేశారు. వీటిలో 976 అర్జీలను మాత్రమే అధికారులు పరిష్కరించగలిగారు. భూ సమస్యల పరిష్కారం నామమాత్రంగా కూడా లేదన్న అభిప్రాయం బాధితుల్లో ఉంది. దీంతో ప్రభుత్వ లక్ష్యాలు నీరుగారిపోయే ప్రమాదం ఉంది. గత వైసీపీ ప్రభుత్వం ప్రచారార్భాటంతో అమలు చేసిన శాశ్వత భూహక్కు భూరక్ష పథకం రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. క్షేత్రస్థాయిలో హడావుడిగా భూముల రీసర్వే చేసి గందరగోళం సృష్టించడమే కాకుండా రైతులను సమస్యల సుడిగుండంలోకి నెట్టివేసింది. భూ విస్తీర్ణంలో వ్యత్యాసాలు, పొలాల సరిహద్దుల్లో తేడాలు, సర్వే నెంబర్లల్లో అయోమయం, పేర్లు తారుమారుతో రైతుల మధ్య గొడవలతో అల్లాడిపోతున్నారు. ఆయా తప్పులను సరిదిద్దడంపై గత వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపలేదు. ప్రచార యావతో రైతులకు అందజేసిన భూహక్కు పత్రాలు సరిహద్దు రాళ్లపై అప్పటి సీఎం జగన్ ఫొటోలు, పార్టీ రంగులు పేర్లు వేసుకోవడానికే అత్యధిక ప్రాధాన్యమిచ్చిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. వీటికి చెక్ పెట్టడానికి కూటమి ప్రభు త్వం నిర్మాణాత్మక చర్యలకు పూనుకుంది. అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం భూముల రీ సర్వే ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసింది. తప్పులను సరిదిద్దడానికి తొలి ప్రాధాన్యమిచ్చింది. ప్రత్యేకంగా రీ సర్వే జరిగిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించింది. ఈ సందర్భంగా స్వీకరించిన వేలాది అర్జీలు పరిష్కారానికి నోచుకోలేదన డానికి అధికారుల లెక్కలే నిదర్శనం. ఈ పరిస్థితుల్లో గత కొన్ని రోజులుగా మళ్లీ గ్రామాల పరిధిలో రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహిస్తున్నారు. వీటిలో బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నారు. మూడు జిల్లాల వ్యాప్తంగా 660 రెవెన్యూ గ్రామాల్లో

(మిగతా 6వ పేజీలో)

సృజనాత్మకంగా వెలికితీత

● బాలోత్సవంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

● మొదటి రోజు 5 వేల మంది విద్యార్థుల హాజరు


విద్యార్థినుల నృత్య ప్రదర్శన


విద్యార్థినులతో ఎంపీ లావు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట కల్చరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయడానికి బాలోత్సవం వంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. పట్టణంలోని పాలడుగు నాగయ్య చౌదరి, కొత్త రఘరామయ్య కళాశాలలో శనివారం రెండో పల్నాడు బాలోత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పోటీతత్వం పెరుగుతాయన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ మాచర్ల, గురజాల, వినుకొండ నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొనేలా కమిటీ కృషి చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ చిన్నారులు టీవీ, సెల్‌ఫోన్లకు ఆకర్షితులై ఆటపాటలు, విజ్ఞానదాయక కార్యక్రమాలకు దూరమై యాంత్రికంగా తయారవుతున్నారన్నారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల ద్వారా వారిలో మానసిక పరిపక్వత కలుగుతుందన్నారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ర్యాంకులు, మార్కులు మాయలో ఉన్నాయన్నారు. పిల్లలను ఒక చోట చేర్చి వారిలో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలను నిర్వహించడం లేదన్నారు.

పండుగ వాతావరణం..

బాలోత్సవానికి హాజరైన విద్యార్థులతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. సభ అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు వేదికలపై వివిధ అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. తొలిరోజు లఘునాటికలు, గ్రూపు శాస్త్రీయ నృత్యం, పాటలు, వ్యాసరచన, పోస్టర్ ప్రజంటేషన్, ఏకపాత్రాభినయం వంటి అంశాల్లో పోటీలు జరిగాయి. ప్రారంభ సభకు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు నల్లపాటి రామచంద్రప్రసాద్, కపలవాయి విజయ్‌కుమార్, బాలోత్సవం గౌరవాధ్యక్షుడు ఎమ్మెస్ఆర్కే ప్రసాద్, అధ్యక్షుడు ఆక్స్‌ఫర్డ్ రాజారెడ్డి, ట్రెజరర్ కోయా రామారావు, కామినేని రామారావు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబ సభ్యులలో, బంధుమిత్రులలో, సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా ? అయితే వారికి తీపి గుర్తుగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి అందిస్తోంది



ఆంధ్రజ్యోతి కార్యాలయం వెంగళాయపాలెం గ్రామం, శివశంకరీ దేవాలయం దగ్గర, గుంటూరు రూరల్ (మం) గుంటూరు
గుంటూరు : 99854 03281, 99854 11219, మంగళగిరి : 98484 11050, 99854 03281,
బాపట్ల : 9985411227, 99854 03281, పొన్నూరు : 985411227, 99854 03281,
తెనాలి : 9985411227, 9985402292, 99854 03281, రేపల్లె : 9985411227, 99854 03281,
సత్తెనపల్లి : 99854 77867, 99854 03281, పిడుగురాళ్ళ : 99854 01330, 99854 03281,
మాచర్ల : 99854 01690, 99854 03281, నరసరావుపేట : 99854 11226, 9985401330, 99854 03281,
చిలకలూరిపేట : 99854 11220, 99854 11219, వినుకొండ : 99854 03900, 99854 11219, అమరావతి : 99854 03281

పిన్నెల్లి రాజకీయ సన్యాసం చేయాలి

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులు అంజయ్య



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అంజయ్య

మాచర్లటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తక్షణమే ఆ పని చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులు అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిన్నెల్లి నోరు అదుపులో ఉంచుకోవాలని సూచించారు. ఐదేళ్లు జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే పిన్నెల్లి మాచర్ల నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించాడని చెప్పారు. వైసీపీ పాలనలో టీడీపీ వారిపై ఎన్నో కేసులు పెట్టి ఇప్పుడు పిన్నెల్లి నీతులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. టీడీపీ సీనియర్ నేత యెనుముల కేశవరెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నేతలు సాగించిన అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, దారుణంగా ఓడించినా ఇంకా బుద్ధి రాలేదంటూ విమర్శించారు. వైసీపీ హయాంలోనే విద్యుత్ చార్జీలు పెంచిన విషయం మీకు తెలిదా పిన్నెల్లి అంటూ ప్రశ్నించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, షేక్ మోసీన్, మున్నా రాంబాబు, బాబుఖాన్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నేత కజ్జం సైదయ్య, పేరువాల పుల్లారావు, వజ్రం నాయక్, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, బండ్ల శ్రీనివాసరావు, కొమెర శివ, మాచర్ల వాసు, నర్రా గురవారెడ్డి, కళ్లం రామాంజిరెడ్డి, గోరంట్ల నాగేశ్వరరావు, బండారు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

జమ్మూపై జార్ఖండ్ 14 పరుగుల ఆధిక్యం



చైతన్య (4 వికెట్లు)

మంగళగిరి సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): విజయ్ మర్చంట్ ట్రోఫీలో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జమ్ము, జార్ఖండ్ జట్ల మధ్య మూడు రోజుల మ్యాచ్ శనివారం ప్రారంభమైంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జమ్ము జట్టు 55.1 ఓవర్లలో 129 పరుగులకు ఆలౌటయింది. జమ్ము బ్యాటర్ ఫర్హాన్ అన్సారీ 41 పరుగులు చేయగా, జార్ఖండ్ బౌలర్ చైతన్య 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన జార్ఖండ్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 32 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. జార్ఖండ్ బ్యాటర్ సాకేత్ కుమార్ సింగ్ 40 పరుగులతో క్రీజులో ఉండగా, జమ్ము బౌలర్ హర్సీరత్ సింగ్ 2 వికెట్లు పడగొట్టాడు. జార్ఖండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 14 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

300 గ్రాముల గంజాయి స్వాధీనం

తెనాలి క్రైం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గంజాయికి బానిస అవడమే గాక, దాని అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తిని వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు శనివారం అదుపులోకి తీసుకున్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఇస్లాంపేటకు చెందిన షేక్ సుల్తాన్ (26) కొంతకాలంగా గంజాయికి బానిసగా మారాడు. ఆదాయం కోసం గంజాయిని చిన్న మొత్తంలో ప్యాకెట్లుగా చేసి అమ్మకాలు ప్రారంభించాడు. నిందితుడు ముత్తింశెట్టిపాలెంలో శనివారం గంజాయి విక్రయించేందుకు నిలబడి ఉండగా, అతనిపై అనుమానం వచ్చిన పోలీసులు తనిఖీ చేశారు. అతని వద్ద 300 గ్రాముల గంజాయి లభించింది. దీనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

పెదకాకాని, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నంబూరు గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం నంబూరు గ్రామానికి చెందిన షేక్ మల్లిక (29) అదే గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రి కారుమూరి ప్రేమ్‌కుమార్‌ను ద్వితీయ వివాహం చేసుకుంది. అప్పటి నుంచి నంబూరు గ్రామంలోని విజయభాస్కర్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం ఆమె ఒక్కరే ఇంట్లో ఉన్న సమయంలో మృతి చెందింది. మృతురాలి మెడపై గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని సీఐ నారాయణస్వామి పేర్కొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహకాలు పెంచిన ఘనత కూటమిదే

● శాప్ చైర్మన్ రవినాయుడు



బహుమతులు అందజేస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు

తాడేపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు ప్రోత్సాహకాలు భారీగా పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేననీ, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. శనివారం పెనుమాక జడ్పీ హైస్కూల్‌లో 68వ త్రోబాల్ అండర్ -17 బాలబాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్‌షిప్ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి రవినాయుడు ప్రారంభించారు. 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. రవినాయుడు మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామన్నారు. ఏషియన్, ఖేలో నేషనల్స్ పోటీల్లో రాణించిన క్రీడాకారులకు రూ.3 లక్షల ప్రోత్సాహకం, నేషనల్స్‌లో రాణించిన వారికి ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కల్పించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో క్రీడా వికాస కేంద్రాలు స్కూలు స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేయాలనేది విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సంకల్పమన్నారు. ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనేది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆశయమనీ, దానికి అనుగుణంగా క్రీడాకారులు క్రీడల్లో రాణించి ప్రపంచ వ్యాప్తంగా దేశ, రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమరా సుబ్బారావు, కొల్లి శేషు, తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జంగాల వెంకటేష్, టీడీపీ మండల అధ్యక్షుడు పాలెపు వీరేంద్రనాథ్, తాడేపల్లి మండల మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన, కొల్లి సురేష్, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్ష, కార్యదర్శులు రావూరి రమేష్‌బాబు, సుకుమార్‌రెడ్డి, గాదె వినయ్, లీలాకృష్ణ, డిప్యూటీ డీఈవో శాంతికుమారి, పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు కరిముల్లా, స్కూల్ గేమ్స్ అసిస్టెంట్ సెక్రటరీ నాని, పెనుమాక జడ్పీ హైస్కూల్, హెచ్ఎం పూర్ణచంద్రశేఖర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ టి. కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల లోపాలపై సమగ్ర విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్

పొన్నూరు టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రైతులకు సంబంధించి రెవెన్యూ రికార్డులలో ఉన్న లోపాలను సరిచేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి' పత్రికలో వచ్చిన కథనం నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ శనివారం పొన్నూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులో రైతుల పేర్లు ఉండాల్సిన స్థానంలో ఇతరుల పేర్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే, గతంలో పనిచేసిన అధికారులు ఆ వివరాలను నమోదు చేసినట్లు చెప్పారు. ఈ వివరాలను సరిచేసేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన ఐదు రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ బృందం రైతుల వద్దకు వెళ్లి ఆ సర్వే నంబర్‌లో ఉన్న రైతుల వివరాలను సర్వే చేయడంతోపాటు పూర్తి వివరాలను సేకరించి, అర్హులైన రైతుల వివరాలను రికార్డులలో నమోదు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వం అని, దేవాదాయ శాఖ భూమి ఉంటే దేవాదాయ శాఖ భూమి అని రికార్డులను సరి చేయనున్నట్లు చెప్పారు. రైతులు కూడా తమ వివరాలను సర్వే అధికారులకు అందజేయాలని అన్నారు. పూర్తి విచారణ జరిపి రికార్డులలో లోపాలు సరిచేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ జియావుల్ హక్, డిప్యూటీ తహసీల్దార్ రాజా రమేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గింది.. తప్పులున్నాయి

(5వ పేజీ తరువాయి)

సదస్సులు నిర్వహించారు. భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికీ 12,347 అర్జీలు రాగా వాటిల్లో ఇప్పటివరకు 976 పరిష్కారమయ్యాయి. పల్నాడు జిల్లాలో 366 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇప్పటికి 301 గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు. 18,403 మంది సదస్సులకు హాజరై 4,153 అర్జీలు అందజేశారు. వీటిలో ఇప్పటికి 198 అర్జీలను పరిష్కరించారు. బాపట్ల జిల్లాలో 277 రెవెన్యూ గ్రామాలకు 201 సదస్సులు జరిగాయి. 18,560 మంది హాజరు కాగా 4,771 అర్జీలను అందజేశారు. వీటిలో ఇప్పటికి 589 పరిష్కరించారు. గుంటూరు జిల్లాలో 198 రెవెన్యూ గ్రామాలు ఉండగా 158 గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాయి. 18,345 మంది 3,423 అర్జీలను అందజేయగా 189 అర్జీలను పరిష్కరించారు. స్వీకరించిన అర్జీలను పరిష్కరించేందుకు రెవెన్యూ, భూసర్వే రికార్డుల శాఖల అధికారులు సంయుక్తంగా పరిష్కరించాల్సి ఉంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారుల సమక్షంలోనే భూ సమస్యలను పరిష్కరించాలి. అయితే అధికార యంత్రాంగం అర్జీల పరిష్కారంలో గతంలో వలే వ్యవహరిస్తుందన్న విమర్శలున్నాయి. చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించకుంటే ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ప్రవేశ పెట్టిన రెవెన్యూ సదస్సుల ఉద్దేశం నీరుగారి పోతుందని చెప్పవచ్చు.

జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారాలు

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జగన్ అవినీతి వలనే రాష్ట్రంలో విద్యుత్ భారాలు అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. అప్పుడు పెంచిన చార్జీలే ఇప్పుడు అమలవుతున్నాయన్నారు. చార్జీలను తానే పెంచి ఇప్పుడు వాటికి వ్యతిరేకంగా ధర్నాకు దిగటం సిగ్గు చేటన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యుత్ యూనిట్ రూ.4.70 కొంటే వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.7.61 కొన్నాడన్నారు. ఆ భారాన్ని ఇప్పటి వరకు జనం మోస్తూనే ఉన్నారన్నారు. ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఇప్పుడు విద్యుత్ రంగం కోసం ధర్నాకు పిలుపు ఇవ్వటంపై జనం నవ్వుకుంటున్నారన్నారు. విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్‌దేనన్నారు. విద్యుత్ చార్జీల భారం రూ. 32,166 కోట్లు కాగా విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు రూ. 49,596 కోట్లు అన్నారు. అప్పులపై వడ్డీ భారం రూ.10,892 కోట్లు అన్నారు.

నిరసనలు చేయడం విడ్డూరం

● ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులందరికీ వైసీపీ పాలనలోనే విద్యుత్ కష్టాలు మొదలయ్యాయని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ రంగంపై రూ. లక్ష 30 వేల కోట్లకు పైగా భారాన్ని మోపిన మాజీ సీఎం జగన్‌రెడ్డి వినియోగదారునిపై ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రతి నెలా అదనపు వసూలు చేశారని వివరించారు. ఇప్పుడు నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.49.596 కోట్లు అప్పులు పెరిగాయని, విద్యుత్ వినియోగదారులపై రూ. 32.166 కోట్ల అదనపు భారం పడిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ. 32 వేల కోట్ల అదనపు భారం మోపారని అన్నారు. జెన్‌కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గే ప్రధాన కారణమని అన్నారు. వైసీపీ పాలనలో పెరిగిన విద్యుత్ చార్జీలకు అప్పట్లో రాష్ట్ర ప్రజలు మొత్తం రోడ్లపైకి వచ్చి నిరసనలు చేశారని, ఇప్పుడు వైసీపీ నేతలు రాజకీయం చేసేందుకే నిరసన బాట పట్టారని అన్నారు. ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం అదనపు భారం మోపడం లేదన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా, ఎన్ని నిరసనలు చేపట్టినా ప్రజల మద్దతు ఉండబోదని ఎమ్మెల్యే యరపతినేని స్పష్టం చేశారు.

ఆర్‌వీఆర్ జేసీలో ముగిసిన 'కొలరిడో ఫెస్ట్'



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్

గుంటూరు (విద్య)డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో "కొలరిడో-2024" పేరుతో గత రెండు రోజులుగా జరుగుతున్న టెక్నికల్, సాంస్కృతికం, క్రీడలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపిక చేశారు. అతిథుల చేతుల మీదుగా మొత్తం రూ. 5 లక్షల ప్రోత్సాహక నగదు బహుమతులు, మెమొంటో, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్, కె. మద్దినేని మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనల ప్రేరేణకు ఇటువంటి పోటీలు, సాంకేతిక ప్రదర్శనలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్‌వీ శ్రీనివాసరావు, కల్చరల్ కమిటీ ఇన్‌చార్జ్ కన్వీనర్ రంగరాయ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కారు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

● ప్రాణాలతో బయటపడ్డ విద్యార్థి
● మృతుల్లో ఒకరు ఎస్‌బీఐ మేనేజర్, మరొకరు సనత్‌నగర్‌వాసిగా గుర్తింపు
● కళాశాలలో కుమారుడిని వదిలిపెట్టేందుకు వస్తుండగా ఘటన



మృతుడు రషీద్ (ఫైల్)



ప్రమాదం నుంచి బయటపడ్డ విద్యార్థి షకీల్ హసన్

పెనమలూరు, డిసెంబరు28(ఆంధ్రజ్యోతి): కుమారుడిని తాడిగడప వందడుగుల రోడ్డులోని ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో వదిలిపెట్టేందుకు కారులో బయలుదేరిన ఎస్‌బీఐ మేనేజర్ అకస్మాత్తుగా అడ్డొచ్చిన ఆవును తప్పించబోయి ఆవును, వందడుగుల రోడ్డును దాటుతున్న మరో వ్యక్తి స్కూటీని ఢీకొన్నారు. అనంతరం కారు అదుపు తప్పి కాల్వలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎస్‌బీఐ మేనేజర్‌తో పాటు స్కూటీపై వెళ్తున్న వ్యక్తి మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. కారులో ఉన్న విద్యార్థి ప్రాణాలతో బయటపడ్డాడు. శనివారం ఉదయం స్థానిక పంట కాల్వ రోడ్డులోని కొత్త వంతెన దిగువన జరిగిన ఈ ప్రమాదం స్థానికులను కలచివేసింది. పోలీసులు తెలిపిన వివరాలు... గుంటూరులోని ఎస్‌బీఐలో మేనేజరుగా పనిచేస్తున్న రషీద్(50) నరసరావుపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భార్యతో కలిసి పటమట పండరీపురంలో నివాసముంటున్నారు. కుమారుడు షకీర్ హసన్ రషీద్ చదువుతున్న కళాశాలకు దగ్గర్లో ఉంటూ ఇంటి వద్ద నుంచి రోజూ కుమారుడిని వందడుగుల రోడ్డులోని ఒక జూనియర్ కళాశాల వద్ద తండ్రి రషీద్ వదిలిపెట్టి గుంటూరు వెళ్తుండేవారు. ఈ క్రమంలో శనివారం ఉదయం కుమారుడిని కళాశాల వద్ద వదిలిపెట్టేందుకు కారులో వందడుగుల రోడ్డు వైపు రషీద్ బయలుదేరారు. పంట కాల్వ రోడ్డులోని సిద్ధార్థ వంతెన దిగువకు వెళుతుండగా, దారిలో అకస్మాత్తుగా కారుకు అడ్డంగా ఒక ఆవు వచ్చింది. వెంటనే రషీద్ ఆవును తప్పించే క్రమంలో ఆవును, అదే రోడ్డులో వందడుగుల రోడ్డు దాటేందుకు స్కూటీపై వెళుతున్న సనత్‌నగర్‌కు చెందిన షేక్ రహీం(58)ను ఢీకొన్నారు. ఈ క్రమంలో అదుపుతప్పిన కారు పక్కనే ఉన్న కాల్వలో పడిపోయింది. కారులో ఇరుక్కున్న రషీద్‌కు, కారు ఢీకొని షేక్ రహీంకు బలమైన గాయాలు అయ్యాయి. రషీద్, రహీంలను ట్రాఫిక్ సీఐ వెంకట్ నేతృత్వంలో సిబ్బంది దగ్గర్లోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. రషీద్ కుమారుడు షకీర్ హసన్‌కు స్వల్పగాయాలయ్యాయి. కారు బలంగా ఢీకొనడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు, పెనమలూరు పోలీసులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నియంత్రించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ ఐదేళ్లలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెరిగాయి

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న గూడపాటి శ్రీనివాసరావు

రేపల్లె, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 కోట్ల భారాన్ని జగన్‌రెడ్డి మోపారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఉప్పూడిరోడ్డులోని టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచారంటూ వైసీపీ నాయకులు ధర్నాలు నిర్వహించటం వారి పరాకాష్ఠకు నిదర్శనమన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా కల్పించకుండా బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో ఇంకా మార్పు రాలేదని అన్నారు. పదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచిన జగన్‌రెడ్డి విద్యుత్ చార్జీల విషయం మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి పాలనలో సోలార్‌ప్లాంట్లపై దాడి చేసి ధ్వంసం చేశారని, చట్ట విరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వలన ఏడు వేల మెగావాట్లు తక్కువ రేట్లకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోయినట్లు వివరించారు. దీనివలన రాయలసీమ, ప్రకాశం జిల్లాలో యువతకు ఉద్యోగాలు రావటమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో ఉండేదని, ఇతర రాష్ట్రాలకు అమ్ముకుని లాభపడి ఉండేదని అన్నారు. వైసీపీ పాలనలో విద్యుత్ సంస్థలపై రూ.49 వేల కోట్లకుపైగా అప్పు చేసినా ఒక్క కొత్త విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించలేదన్నారు. సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి రూ.3,800 కోట్లు మొత్తం 30 ఏళ్లకు రూ.లక్ష కోట్లు వినియోగదారులపై జగన్ భారాలు మోపారన్నారు. జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించటమేనన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్, జీవీ నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, జీపీ రామారావు, డి.సంగీతరావు, జి. రామారావు, దేవగిరి రవి, బొర్రా సూర్యరాజు, నల్లూరి అజయ్‌కుమార్, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, వి.సాయిగోపి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.65 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 573.10 అడుగులు ఉంది. ఇది 264.36 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 7778 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 8193 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 27,846 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ 46,517 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 29,100 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 40.18 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా రెండు వేల క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	113,121,132
చికెన్ విత్ స్కిన్	216.00
చికెన్ స్కిన్ లెస్	226.00



సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➾ గుంటూరు సిటీ బృందావన్ గార్డెన్స్ నందు ప్రముఖ కార్పొరేట్ రెస్టారెంట్‌లో పని చేయుటకు స్టీవార్డ్స్ (M/F) -5, సిస్టం వర్క్ (బిల్లింగ్) లేడీస్ కావలెను. మంచి జీతము, వసతి కల్పించబడును. సంప్ర॥ 9573268961, 6281177373. AJG-203291

➾ ప్రముఖ క్లాత్ షోరూమ్ గుంటూరు నందు పని చేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్స్, షోరూమ్ స్టాఫ్ & హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ 9866030722. AA-81

➾ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పని చేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 9989909698. AJG-204010

➾ మంగళగిరి పరిసర ప్రాంతాలలో వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు యువకులు కావలెను. అర్హత : డిగ్రీ, ఖాళీలు -10, జీతం : 15000 + 3000/-, సంప్ర॥ 9121469383. AJG-203290

➾ గుంటూరు, లక్ష్మీపురంలోని ప్రముఖ సెలూన్ షోరూంలో పనిచేయుటకు అనుభవం గల మరియు బిగినర్ Hair Dressers & బ్యూటీషియన్స్ కావలెను. Ph : 99901 77222. AJG-210095

➾ కమలాక్షి బోటిక్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన లేడీ హెల్పర్స్ కావలెను & చేతి పని వచ్చిన వారికి ప్రాధాన్యత, గుంటూరు సిటీలోని వారు మాత్రమే సంప్ర॥ 8885988043. RK-1296

➾ ప్రముఖ సె॥ సంస్థ నందు పనిచేయుటకు గుంటూరు లోకల్ వాళ్ళు మాత్రమే అర్జెంటుగా సె॥ గార్డ్ / ASO / SO కావలెను. డ్యూటీ : 12 గం॥, చదువు : 10 / ఇంటర్ / డిగ్రీ, Age : 20 To 52. Ph : 85640 79999. AAA-9845

➾ Wanted Lady Telecaller & Recovery Executives (Guntur Local only), Age 25+ Sal: 10k &12k + Petrol incentives, Cont: 81215 02699, 99858 95737. AAA-9127

చెదల నివారణ

➾ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 AA-75

EDUCATION

➾ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2025 (AP&TS), అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801. NAM-308

అమ్మకము

➾ కొండవీడు ఇస్కాన్ టెంపుల్ స్పైసెస్ పార్క్ & AP ప్రభుత్వ ప్రపోజ్డ్ లాజిస్టిక్ పార్క్ కొండవీడు గ్రామాల పరిధిలో గల CRDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 9052365959. AJG-204008

➾ తిరుపతి జిల్లా, ఓజిలి మండలం, ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్ల తోట అమ్మకమునకు కలదు. సంప్ర: 94401 83778 AJN-193481

రియల్ ఎస్టేట్

➾ AP రాజధానిలో IT కారిడార్స్ మరియు ORR దగ్గరలో CRDA అప్రూవల్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ బ్యాంకు లోన్ సదుపాయంతో అమ్మకానికి కలవు. సంప్ర॥ 9701486924. AJG-204007

➾ అమరావతి రోడ్ నగరాలు 110 గ. స్థలం 45 వేలు, 101 గ. ఇల్లు 80 లక్షలు, 100 గ. ఇల్లు 75 లక్షలు, 200 గ. స్థలం 32 వేలు, సంప్ర॥ 90308 07472. AAA-9844

స్థలం అమ్మకము

➾ గుంటూరు నరసరావుపేట రూట్లో, గుంటూరు నుండి 17KM దూరం, రెండు ప్రక్కల తారు రోడ్డు ఆనుకొని 725 గ॥ స్థలం కలదు. ధర గ॥ 6500లు మాత్రమే. Ph: 9032380696. AJG-204009

PLOT FOR SALE

➾ జెకెసి కాలేజ్ రోడ్డు, శిల్పారామం వెనుక బాలాజీ నగర్‌లో West Facing 400 గజాలు 72 X 50, కొలతలు గల ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8985298849. KC-999

➾ రాజధానికి 1 కిలో మీటర్ దూరంలో ఓపెన్ Plots కలవు. Sq.yd – రూ. 15,000/– మాత్రమే, సంప్ర॥ ఫోన్ : 86399 75344 AJO-365

ఇల్లు అమ్మకము

➾ Newly Constructed 2 BHK House with 3 Car Parking. 40f. Road, VIP Road, Guntur. Rs. 75L. No Brokers Please Contact : 9848331042. AJG-204013

➾ గుంటూరు, గోరంట్ల, సెక్రెజెన్ స్కూల్ దగ్గర, 111చ.గల డూప్లెక్స్ ఇల్లు SBI ఈ-వేలం ద్వారా అమ్మకానికి కలదు. ఆక్షన్ తేది : 02.01.25, రిజర్వు ధర : 69 లక్షలు. 96030 61724 AAA-9860

➾ బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలంలోని ప్రవీణ్ హాస్పిటల్ ప్రక్కన 5 సెంట్లలో ఉన్న 25X36 కొలతలుగల మూడు అంతస్తుల బిల్డింగ్ అమ్మకమునకు కలదు.సెల్: 9949504196. AJO-190385

FLAT FOR SALE

➾ గుంటూరు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, ద్వారక అపార్ట్‌మెంట్‌లో 1175 చ.అ.ల 2 బెడ్ రూమ్ ఫ్లాట్ SBI ఈ-వేలం ద్వారా అమ్మకం. ఆక్షన్ తేది : 02.01.25, రిజర్వు ధర : 35 లక్షలు. 93475 44565 AAA-9859

➾ ఓం శ్రీ౦ పద్మిక నివాస్, ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే గేటు దగ్గర, అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. 70936 09070. AAA-9846

➾ అమరావతిరోడ్డు BVR కన్వెన్షన్ ఎదురు ప్రశాంతి నగర్, 2వ లైన నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (1818 Sft) లగ్జరీ ఫ్లాట్ ముకుంద రెసిడెన్సీ నందు అమ్మకం. సంప్ర॥ 9493445666. AA-67

➾ బృందావన్ గార్డెన్స్, 4వ లైను, శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (2295 Sft) డీలక్స్, లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ 9493445666. AA-66

➾ పద్మిక నివాస్, ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే గేటు దగ్గర, అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలకే. సంప్ర॥ 9848110543, 8885566086 AJV-4390

లీకేజీ సమస్యలా?

➾ బాత్ రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-203733

KENNELS

➾ KENNELS: అన్ని రకముల డాగ్స్‌కు ట్రైనింగ్ ఇవ్వబడును. మీ ఇంటి వద్దకే వచ్చి వాక్సిన్ వేయబడును మరియు డీ వార్మింగ్ చేయబడును. డాగ్ కేర్ సెంటర్, గుంటూరు. డాగ్ ట్రైనర్. సంప్ర॥ 63046 97173. AJG-203774

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి



ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 98852 71281
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

30న కౌన్సిల్ సమావేశం

సత్తెనపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పురపాలక సంఘ కౌన్సిల్ హాల్‌లో ఈనెల 30వ తేదీ సాయంత్రం 4 గంటలకు బడ్జెట్ సమావేశం జరుగుతుందని చైర్మన్ చలంచర్ల లక్ష్మీ తులసీ శనివారం తెలిపారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సమావేశానికి హాజరవుతారన్నారు. కౌన్సిలర్లుందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

31న మాచర్ల కౌన్సిల్...

మాచర్లటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో ఈనెల 31వ తేదీన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు చైర్మన్ పోలూరి నరసింహారావు తెలిపారు. పట్టణాభివృద్ధికి సంబంధించి అజెండాలో పొందుపరిచిన 14 అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు.

గురజాలలో లక్ష దాటిన టీడీపీ సభ్యత్వం

● జోన్-3లో మొదటి స్థానం

పిడుగురాళ్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురజాల నియోజకవర్గంలో ఊపందుకుంది. ఇప్పటికే సభ్యత్వాలు లక్షకు పైగా నమోదయ్యాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు నరసరావుపేట, గుంటూరు, మచిలీపట్నం, విజయవాడ, బాపట్ల పార్లమెంట్ పరిధిలోని జోన్-3లో శనివారం సాయంత్రానికి లక్షా 6 వేలకు పైగా సభ్యత్వాలతో గురజాల నియోజకవర్గం మొదటిస్థానంలో నిలిచింది. నియోజకవర్గం వ్యాప్తంగా లక్షా 15 వేలకు పైగా సభ్యత్వాల టార్గెట్‌ను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ఇవ్వగా శనివారం నాటికి లక్షకు పైగా పూర్తికాగా మిగిలినవి ఈ వారంలోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శనివారం నాయకులు, ముఖ్యులు, కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

● ఎమ్మెల్యే జూలకంటి

రెంటచింతల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) టీడీపీ సభ్యత్వ నమోదు ఇంకా వేగవంతం చేయాలని, గడువు మరో రెండు రోజులు మాత్రమే ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డితో శనివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 52400 మాత్రమే అయ్యాయని అన్నారు. టీడీపీ సభ్యత్వం ఉన్న వారందరికి ప్రమాద బీమా రూ.5 లక్షలు అందచేస్తారన్నారు. ఆదివారం 11 గ్రామాల్లో టీడీపీ నేతల బృందం పర్యటించి సభ్యత్వ నమోదును సమీక్షించాలని సూచించారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సత్తెనపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : 'క్రిస్మస్ పండుగకు పస్తులేనా?'..అంటూ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పారిశుధ్య కార్మికుల ఆవేదనంటూ ఈనెల 23వ తేదీ 'ఆంధ్రజ్యోతి' లో ప్రచురితమైన కథనానికి సంబంధిత పారిశుధ్య కాంట్రాక్టర్ స్పందించారు. కార్మికు లకు ఒక నెల రోజుల జీతాన్ని చెల్లించారు. 'ఆంధ్రజ్యోతి'కి పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

31నే పింఛన్ల పంపిణీ : ఎంపీడీవో

రెంటచింతల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈ నెల 31వ తేదీన మండల వ్యాప్తంగా పంపిణీ చేస్తామని ఎంపీడీవో కె.సరోజిని దేవి చెప్పారు. ఒక వేళ ఎవరైనా పింఛన్ల డబ్బులు తీసుకోకపోతే మరుసటి రోజు పంపిణీ చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా 6801 మంది ఉండగా వారికి ప్రతి నెలా రూ.2,86,83,000 అందచేస్తున్నామన్నారు.

దుర్గిలో ఉచిత కంటి వైద్య శిబిరం

దుర్గి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాచర్లకి చెందిన డాక్టర్ రామలింగారెడ్డి మాక్సీవిజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యాన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 మందికి కంటి పరీక్షలు జరిపి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీతాశంకర్, ఎంపీడీవో శివప్రసాద్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, వైద్యులు అడిపి శ్రీను, రాజు, కోటేశ్వరరావు, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పిన్నెల్లి నీ నిరసన దేనికి..?

● టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు

దుర్గి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పిన్నెల్లి నీ నిరసన దేనికి అంటూ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాసు ప్రశ్నించారు. ఆయన శనివారం మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఇష్టానుసారంగా విద్యుత్ చార్జీలు పెంచడంతోపాటు రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెరిగాయని ధర్నాలు నిర్వహించడం సిగ్గు చేటన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ప్రజలను అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టి కోట్ల రూపాయలు దండుకున్న మీరు టీడీపీని ప్రశ్నించడమా అంటూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని విమర్శించారు.

మాదిపాడులో కళాకారులకు డప్పులు వితరణ

అచ్చంపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాదిపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మాదా ఈశ్వరమ్మ వెంకటరావు నూతన సంవత్సరం సందర్భంగా ఆరుగురు డప్పు కళాకారులకు శనివారం డప్పులను అందజేశారు. కార్యక్రమంలో యాంపొంగు దాసు, చిట్యాల దావీదు, పాతూరి ఆదాం, యాంపొంగు అబ్రహం, పోరుపోతు వినోద్ ఉన్నారు.

నేడు దొడ్లేరులో మెగా జాబ్ మేళా

క్రోసూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో ఆదివారం మండలంలోని దొడ్లేరు రావిపాటి కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శనివారం తెలియ జేశారు. మొత్తం రెండు వేల పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 35 కంపెనీల వారు జాబ్ మేళాకు హాజరవుతారన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందన్నారు. 10వ తరగతికి పైబడి, పోస్టు గ్రాడ్యుయేషన్, బీటెక్, ఇతర డిప్లమో కోర్సులు అర్హతగా ఉండి నిర్ణయించిన వయస్సుకు లోబడి ఉన్న వారు సెలక్షన్స్‌లో పాల్గొన వచ్చన్నారు. అర్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, పాసు పోర్టు ఫోటోలతో హాజరు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.

విద్యార్థులకు క్రీడా స్థలాల కొరత

● బ్రహ్మనాయుడు ఆడిటోరియం స్థలం బాగు చేయాలని వేడుకోలు



నారాయణపురంలో క్రికెట్ ఆడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

దాచేపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీ విద్య వైద్య, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తుంది. నగర పంచాయతీలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు మూడు, డిగ్రీ కళాశాల, బీఈడీ కళాశాల, హిందీ పండిట్ ట్రైనింగ్ కళాశాలలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఆయా కళాశాలల్లో వెయ్యి మందికిపైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వీటికి తోడుగా ఉన్నత పాఠశాలలు, ఇతర ప్రైవేటు విద్యా సంస్థలు మరో ఆరు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు సెలవులు వచ్చాయంటే బ్యాట్, బాల్ చేతబూని దాచేపల్లి నగర పంచాయతీలోని నారాయణపురం బ్రహ్మనాయుడు ఆడిటోరియం, లేకుంటే నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆటలు ఆడుతూ ఉంటారు. ఇటీవల నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ధాన్యాన్ని ఆరబోశారు. విద్యార్థులు ఆడేందుకు ఖాళీ స్థలం లేకపోవడంతో అందరూ బ్రహ్మనాయుడు ఆడిటోరియానికి చేరుకుంటున్నారు. ఒక్కసారిగా వందలాది మంది విద్యార్థులు ఆడిటోరియంలో చేరడంతో అక్కడ ఆడుకునేందుకు స్థలం కూడా చదునుగా లేకపోవడం, పిచ్చికంప పెరిగి ఉండటంతో విద్యార్థులు చివరికి తమ క్రీడాసక్తిని కోల్పోవలసి వస్తుంది. పారిశ్రామికంగా, విద్య పరంగా అభివృద్ధి చెందుతున్న దాచేపల్లిలో విద్యార్థులకు సెలవు రోజున ఆటలు ఆడుకునేందుకు ఉన్న స్థలాలు కూడా సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతీ అధికారులు స్పందించి గ్రౌండ్‌లో పిచ్చికంపలను తొలగించడంతో పాటు ఎత్తు పల్లాలు లేకుండా చదును చేస్తే పిల్లల్లో దాగివున్న క్రీడాశక్తిని వెలికితీయవచ్చునని పీఈటీ అధ్యాపకులు వివరిస్తున్నారు. గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న రాజుపాలెం మండల పరిషత్ అధికారులు

ఎంపీడీవోపై దాడికి నిరసన

రాజుపాలెం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో జవహర్‌బాబుపై జరిగిన దాడికి నిరసనగా రాజుపాలెం మండల పరిషత్ అధికారులు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో జీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఎంపీడీవోపై దాడిని ముక్తకంఠంతో ఖండిస్తూ నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ వెంటనే స్పందించి బాధితుడ్ని పరామర్శించి నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రోసూరులో...

క్రోసూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబు పై దాడి చేసిన సుదర్శన్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు, వట్టెపు మరియదాసు, సబావత్ రవి నాయక్, బంకా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. వీరంతా శనివారం క్రోసూరులో విలేకరులతో మాట్లాడారు. దళిత వర్గాలకు చెందిన జవహర్‌పై దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టడం, గాయపరచటం శోచనీయం అన్నారు. అధికారులపై దాడులు చేయటం సుదర్శనరెడ్డికి కొత్త కాదని, గతంలో కూడా అనేక మందిపై ఆయన ఇటువంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. సుదర్శనరెడ్డిని వెంటనే అరెస్టు చేయటమే కాక ఆయనపై కఠిన చట్టాలు ప్రయోగించాలన్నారు.

ఉత్తమ వైద్యుని పురస్కారం అందుకున్న డాక్టర్ సాయికృష్ణ



సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ సింగరాజు సాయికృష్ణ

నకరికల్లు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను నరసరావుపేట అనన్య హాస్పటల్ అధినేత డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా శనివారం ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన టైమ్స్ ఐకాన్స్ ఆఫ్ ది హెల్త్ కేర్ - 2024 పురస్కారాల్లో భాగంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వైద్య రంగంతో పాటు సామాజిక సేవల్లోను ముందంజలో ఉన్న డాక్టర్ సాయి కృష్ణ పలమనాలజీ విభాగంలో ఈ అరుదైన పురస్కారాన్ని అందుకున్నారు.

దంత వైద్య శిబిరం

మాచర్లటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాలలో శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యాన ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు వైద్యులు దంత పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు రామకోటయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కృష్ణకుమారి, దంత వైద్యులు లలిత కిరణ్, విడేల హరీష్, సౌమ్య, హెచ్‌ఎం రామారావు, నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, పఠాన్ నాగూర్‌వలి, సత్యప్రసాద్, పందిరి నరసింహారావు, జేవీకేఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, అమరనాథ్, విల్సన్, శంకర్‌నాయక్, సుబ్బారావు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గ్రహణ మొర్రి బాధితులకు ఉచిత వైద్య శిబిరం



గ్రహణమొర్రి బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మాచర్లటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): డెవలప్‌మెంట్ యాక్షన్ ఫర్ నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గ్రహణ మొర్రితో బాధపడుతున్న వారి కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆపరేషన్ స్మైల్ ప్రతినిధి శుభమ్ బిశ్వాస్, పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వైద్యుడు త్రినాథ్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వేణు పాల్గొని వైద్య సేవలు అందించారు. స్క్రీనింగ్ ద్వారా ఎంపిక చేసిన వారికి జనవరి 10 నుంచి 19వ తేదీలోపు సిద్ధార్థ హాస్పిటల్‌లో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని వైద్యులు తెలిపారు.

రేపు గ్రీవెన్స్ రద్దు

నరసరావుపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 31వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన ఉన్న కారణంగా సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ అరుణ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం పర్యటన ఏర్పాట్లు, బందోబస్తు పర్యవేక్షించాల్సిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకొన్నామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఈ నెల 30న కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

తప్పుల తడకగా సామాజిక గణన

సత్తెనపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో, పట్టణాల్లోని సచివాలయాల్లో ఎస్సీ సామాజికవర్గ కుల గణన సర్వేలు తప్పుల తడకగా ఉన్నాయని మాదిగ ఉద్యోగుల సమైఖ్య ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గరికపాటి హిట్లర్ మాదిగ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను స్వాగతిస్తున్నామన్నారు. ప్రస్తుతం సచివాలయాల్లో ఉన్న జాబితాల్లో మతం, కుల వివరాల్లో క్రిష్టియన్‌గా, కులము ఆది ఆంధ్రాగా నమోదై ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారులు చొరవ చూపి సరిదిద్దాలని ఆయన సమాఖ్య తరుపున ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో ఎక్కువ శాతం మాదిగలు నిరక్షరాస్యులుగా ఉన్నారని, పూర్తి అవగాహన లేదన్నారు. గ్రామాల్లో చాటింపు వేయించి అధికారుల జాబితాలో నిజమైన వివరాలను క్రోడీకరించాలన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎన్‌జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండెం మణిరావు

సత్తెనపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎన్‌జీవో అసోసియేషన్ పాటు పడుతుందని ఎన్‌జీవోస్ అసోసియేషన్ సత్తెనపల్లి తాలూకా అధ్యక్షుడు పెండెం మణిరావు అన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో శనివారం సాయంత్రం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యవర్గంలో ఖాళీ అయిన స్థానంలో కొత్త సభ్యులను ఎన్నుకున్నారు. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్ళిపోయిన సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్, కోటేశ్వరరావు, రవి చంద్ర కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌జీవోఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండెం మణిరావు

ఆనిగ్రేస్ వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందజేత

గురజాలటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి మండలంలోని చర్లగుడిపాడుకు చెందిన టీడీపీ అభిమాని కావూరి రామారావు ప్రతినెలా పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. ఏడో నెలకు సంబంధించి శనివారం కూడా నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దైద మేజర్ సీటి సంఘం అధ్యక్షుడు జంపాని అమరలింగారావు, లేళ్ల సాంబశివరావు, గూడూరి జానకి రాము, ఆశ్రయ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి దేవాలయంలో శనిత్రయోదశి పూజలు

నకరికల్లు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : కుంకలగుంటలో ఉన్న భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్రస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గశిర మాసం శనిత్రయోదశిని పురస్కరించుకొని మహాగణపతి పూజతో ప్రారంభించి అభయాంజనేయ స్వామికి అభిషేకం చేశారు. సామూహిక నవగ్రహ పూజ నిర్వహించారు. ఉత్కంఠ వీరభద్ర స్వామి వారికి, మహా నందీశ్వరస్వామికి ప్రదోష కాలంలో మహన్యాస పూర్వక మహారుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కందిమళ్ళ చంద్రశేఖరరావు, పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చక స్వామి ముప్పాళ్ళ విశ్వనాథశాస్త్రి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

అయ్యప్ప నామస్మరణతో హోరెత్తిన పాతపాలువాయి గ్రామం

రెంటచింతల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : హరి హరసుతునే అయ్యప్ప... శరణం శరణం అయ్యప్ప.. స్వామియేశరణం అయ్యప్ప అనే శరణఘోషతో పాత పాలువాయి గ్రామం హోరెత్తింది... వివిధ గ్రామాల నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు కోలాహలం చేశారు. శనీశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రమైన నల్లని దుస్తులు ధరించి, నుదుట విభూదితో నృత్యం చేశారు. పలువురు స్వాములు అగ్నిగుండ ప్రవేశం చేసి భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. బ్రహ్మారెడ్డి గురుస్వామి, జిగరు శర్మల నేతృత్వంలో 18 రకాల అభిషేకాలు నిర్వహించారు. తదేక దీక్షతో నిర్వహించిన భజనతో భక్తులు పులకించిపోయారు.

16 మంది ఫైర్ స్టేషన్ సిబ్బంది నియామకం

క్రోసూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : క్రోసూరు ఫైర్ స్టేషన్‌కు కొత్తగా 16 మందిని నియమించినట్టు ఫైర్ స్టేషన్ నిర్వాహకుడు మార్క్యాపురపు ప్రసాదు తెలిపారు. వారిలో 14 మంది ఫైర్‌మెన్‌లు, ఇద్దరు వెహికల్ డ్రైవర్లు ఉన్నారన్నారు. సిబ్బంది సెలక్షన్స్ సత్తెనపల్లిలోని ఏజీకేఎం కళాశాలలో శనివారం జరిగినట్టు తెలిపారు. రీజనల్ ఫైర్ అధికారి షేక్ జిలానీ, జిల్లా ఫైర్ అధికారి శ్రీధర్, ట్రైనింగ్ సెంటర్ అధికారి సత్యనారాయణ సెలక్షన్స్‌ను పర్యవేక్షించారు. మొత్తం 25 మంది సెలక్షన్స్‌కు హాజరు కాగా వారిలో 16 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన సిబ్బందికి నిబంధనల ప్రకారం జీత భత్యాలు ఇవ్వనున్నట్టు మార్క్యాపురపు ప్రసాదు తెలిపారు.

ఆధార్ కేంద్రంలో 138 మందికి సేవలు



శ్రీ రుక్మిణీపురంలో ఆధార్ నమోదు చేస్తున్న చిత్రం

మాచవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : వారం రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల్లో 138 మందికి సర్వీసును నిర్వహించటం జరిగిందని ఎంపీడీవో వెంగళరావు శనివారం తెలిపారు. శ్రీ రుక్మిణీపురం, మోర్జంపాడు, ఆకురాజుపల్లి, మాచవరం తదితర గ్రామాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని, ఆధార్ కార్డుల్లో చేర్పులు, మార్పులు, చిన్న పిల్లలకు నూతన కార్డులు నమోదు చేయటం జరిగిందన్నారు. మోర్జంపాడు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ దిల్లు ఈ ఆధార్ సేవలను ప్రజలకు అందించిందని ఎంపీడీవో తెలిపారు.

ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వడ్డవల్లి శ్రీ రామాలయం, వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసంలో భాగంగా శనివారం స్వామి వారు వేణుగోపాల స్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని తులసీ మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని సందర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



స్వామికి ప్రత్యేక అలంకారం



పిడుగురాళ్ల రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు తీసుకుంటున్న తహసీల్దార్ మధుబాబు

పిడుగురాళ్లలో రెవెన్యూ సదస్సు

పిడుగురాళ్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూపరమైన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అన్ని రెవెన్యూ గ్రా మాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ మధుబాబు తెలిపా రు. పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలువురు రైతుల నుంచి రెవెన్యూకు సంబంధించి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుధాకరశర్మ, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, సీఎస్‌డీటీ సుబ్బారావు, వీఆర్‌ఓలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

● మాచవరం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నెల రోజులుగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులు శనివారంతో ముగిశాయి. మాచవరం మండలం మొత్తం తొమ్మిది రెవెన్యూ గ్రామాలకు 131 అర్జీలు వచ్చినట్టు తహసీల్దార్ క్షమారాణి తెలిపారు. మాచవరం, గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో చివరి రోజున ఎనిమిది అర్జీలు వచ్చాయన్నారు. మండలం మొత్తం మీద వెబ్ ల్యాండ్ నమోదు కొరకు, భూమి సర్వేల కొరకు ఎక్కువ అర్జీలు వచ్చినట్టు తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరలో పరిష్కారం చేయనున్నట్టు ఆమె చెప్పారు. సదస్సులో నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి యడ్లపల్లి రామారావు, మాజీ డీసీ చైర్మన్ పుసులూరి రామయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టిప్రోలు నరసింహారావు, మండల సర్వేయర్ సాల్మన్ రాజు, వీఆర్వో శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



మాచవరం రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ క్షమారాణి తదితరులు

● రెంటచింతల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సదస్సులో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచారించి నిర్దీత గడువులోగా పరిష్కరిస్తామని డీడీ బ్రహ్మం అన్నారు. పాలువాయి గ్రామంలో శనివారం నిర్వహించిన సదస్సుకు సర్పంచ్ మండలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి అధ్యక్షత వహించారు. 6 దరఖాస్తులు రాగా వాటిలో 4 కొలతల్లో తేడా ఉన్నాయని, పట్టాదారు పాసుపుస్తకం ఒకటి, దారి సమస్య పరిష్కరించాలని ఒక అర్జీ వచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పల్లా రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● దుర్గి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పోలేపల్లిలో శనివారం తహసీల్దార్ ఫణీంద్రకుమార్ ఆధ్వర్యాన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి భూ సంబంధిత సమస్యలపై రెండు అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఫణీంద్రకుమార్ తెలిపారు. ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పిడుగురాళ్ల, డిసెం బరు 28 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం స్థానిక వాసవి కల్యాణ మండపంలో జరిగింది. శ్రీ వెల్ఫేర్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారిచే నిర్వహించగా సుమారు 300 మంది పాల్గొన్నారు. 151 మంది నుంచి రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికాస్ నర్సింగ్ హోమ్ డాక్టర్ శరత్‌చంద్ర హాజరయ్యారు. స్కాలర్స్ డిగ్రీ కళాశాల, పీఎస్ఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారని రోటరీ క్లబ్ అధ్యక్షుడు గుండా అశోక్‌బాబు తెలిపారు. కొత్త హనుమంతరావు, ఊటుకూరి గురునాథం, నీరుమళ్ల రాజేష్, డాక్టర్లు పంగులూరి విష్ణుబాబు, కృష్ణకాంత్, పిల్లి చెన్నయ్య, జుజ్జూరి మురళీ, పసుమర్తి రమేష్, కొత్త రవి, నూతి నారాయణ, ఆవుల జనార్ధనరావు, గర్రె సుబ్రహ్మణ్యం, వంకాయల గోపి, ఆత్మకూరి గురవయ్య, పచ్చిపులుసు పాపయ్యగుప్త, కోట రమేష్, కాకుమాను శ్రీను, గుండా శ్రీను, యేలూరి పుల్లారావు, మౌలాలి, ముత్తారెడ్డి, తదితర రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల రక్తదాన శిబిరం

ఏపీఆర్‌జేసీలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

మాచర్ల రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విజయపురి సౌత్ ఏపీఆర్‌జేసీ కళాశాలలో శనివారం 1997-99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. 25 సంవత్సరాల క్రితం తాము విద్యనభ్యసించిన కళాశాలలో సుమారు 65 మంది పూర్వ విద్యార్థులు కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యనందించిన ఎస్.రామలింగరాజు, రామదాసు, ఆనంద్‌కుమార్, వీరబందం, నాగరాజరావు, కృష్ణ ప్రసాద్‌లతోపాటు ప్రిన్సిపాల్ సరోజిలను పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కిషన్‌సింగ్, రాకేష్, తందన్, భరత్, నాగరాజు, రమేష్‌నాయుడు, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో క్రోసూరు విద్యార్థినుల ప్రతిభ



ట్రోఫీతో తనూజ, చందన

క్రోసూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : 37వ జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో క్రోసూరు సెయింట్ ఆన్స్ విద్యార్థులకు ద్వితీయ స్థానం లభించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మేరీ రజిత శనివారం తెలిపారు. ఈ పోటీలు జమ్మూకాశ్మీర్‌లో జరిగాయని చెప్పారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు జీ.తనూజ, బీ.చందన నేషనల్ లెవల్‌లో ద్వితీయ స్థానంలో నిలిచినట్టు తెలిపారు. రన్నరప్‌గా నిలిచిన తమ విద్యార్థులను నిర్వాహకులు రజిత పతకం, షీల్డ్‌తో సత్కరించినట్టు చెప్పారు. దాంతో పాటు రూ.1.25 లక్షల నగదు బహుమతి త్వరలో ప్రభుత్వం అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు ట్రోఫీని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవి నాయుడుకు, ఏపీ సాఫ్ట్‌బాల్ సీఈవో వెంకటేశ్వర్లు, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి నరసింహారెడ్డిలకు చూపించి వారి అభినందనలు స్వీకరించారన్నారు. నగదు బహుమతిని త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తమ విద్యార్థులకు అందించే ఏర్పాటు చేస్తానని తెలియ జేశారన్నారు. చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. తర్ఫీదు ఇచ్చిన పీఈటీ మక్కెన వెంకటరావును ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

శివాలయానికి వెండి నంది విగ్రహం అందజేత

పిడుగురాళ్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివాలయానికి వెండి నంది విగ్రహాన్ని పట్టణానికి చెందిన వ్యాపారి పెరుమాళ్ల రాజేష్ శనివారం అందించారు. రాజేష్, సతీమణి వనజలక్ష్మీలు దేవాలయానికి 5 కేజీలతో తయారు చేసిన నంది విగ్రహాన్ని అందించారు. గతంలో గంగమ్మతల్లి, వాసవి అమ్మవారి దేవాలయాలకు రాజేష్ వెండిని అందించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు, వ్యాపారులు రాజేష్ దంపతులను అభినందించారు.



బిడ్డకు పాలిస్తున్న మాతృమూర్తి



శిలలపై.. శిల్పాలు

- దుర్గి శిల్పం.. ఖండాంతర ఖ్యాతి
- 12వ శతాబ్దంలోనే శిల్పకళకు బీజం
- స్వదేశీ శిల్పకళకు ప్రాచుర్యం తెస్తోన్న శిల్పులు

కొండ రాళ్లు.. వారి చేతుల్లో పడితే కనువిందు చేసే శిల్పంగా మారుతోంది. చేతివేళ్లు రాయిపై నర్తిస్తూ సుందరంగా మలుస్తాయి. పురాతన కళగా ప్రసిద్ధి చెందిన శిల్పకళకు.. కళాకారులకు దుర్గి కేంద్రంగా ఉంది. ఇక్కడ ప్రభవిస్తున్న శిల్ప కళాఖండాలు ఖండాంతర ఖ్యాతిని ఆర్జిస్తున్నాయి. ఇక్కడ నెలకొల్పిన శిల్ప కళాశాలల నుంచి నిరంతరం శిల్ప కళా ఖండాలు ప్రాణం పోసుకుని విశ్వవ్యాప్తంగా ఎగుమతై స్వదేశ శిల్పకళకు గొప్ప ప్రాచుర్యాన్ని సంపాదించి పెడుతున్నాయి. అంగుళం సైజు నుంచి ఆరడుగుల ఎత్తులో పలు బంగిమలతో రాతి శిల్పాలను చెక్కడంలో దుర్గి శిల్పులు సిద్ధహస్తులు. వన్నె తగ్గిన శిల్ప కళలో కొత్త కాంతిని ప్రవహింపజేయడానికి ఇక్కడ శిల్పులు నిత్యం కృషి సల్పుతూ రాళ్లలో అపురూప కళాఖండాల అన్వేషణ చేస్తున్నారు. మాచర్లలోని ప్రాచీన చెన్నకేశవ, వీర భద్రాలయాలు, అమరావతి, నాగార్జున కొండలో నిర్మించిన బౌద్ధ స్థూపాల నిర్మాణం వెనుక దుర్గి శిల్పుల పాత్ర ఉన్నట్లు కూడా పలువురు విశ్వసిస్తున్నారు.

మాచర్లటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దుర్గిలో అనాదిగా శిల్పకళ నిత్య నూతనంగా వికసించి పరిమళిస్తూ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రతియేటా దేశ విదేశీ పర్యాటకులు ఇక్కడి శిల్ప సోయగాలను తిలకించి పులకించిపోతుంటారు. దుర్గిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న నాగార్జున శిల్పకళ శిక్షణా కేంద్రంతోపాటు శ్రీ వేంకటేశ్వర శిల్ప కళాశాల, శ్రీ వేణుగోపాలస్వామి, దుర్గాదేవి శిల్ప కళాశాలలున్నాయి. దుర్గి శిల్ప కళాశాలల్లో ప్రాణం పోసుకున్న రాతి విగ్రహాల్లో దేవతామూర్తులే కాక పల్లెపడుచు, శిశువుకు పాలిస్తున్న మాతృమూర్తి, దర్పన సుందరి, వయ్యారాలు వలికించే సుందరాంగులు విగ్రహాలు ప్రధానంగా ఉంటాయి. క్రీస్తు శకం 12వ శతాబ్దంలోనే ఇక్కడ శిల్ప కళకు బీజం పడింది. తొలుత కొందరు శిల్పులు పెందోట నుంచి ద్వారకాపురికి వలస వచ్చి ఇక్కడే స్థిరపడి జీవనం సాగిస్తుండేవారు. మహాయాన బౌద్ధమతాన్ని రూపొందించిన ఆచార్య నాగార్జునుడు పెందోట నివాసి అని కొందరి భావన. 12వ శతాబ్దంలో ప్రకృతి వైపరీత్యమో లేక శత్రురాజుల దాడుల ఫలితమో ద్వారకాపురి పట్టణం పూర్తిగా విధ్వంసమైంది. ఈ క్రమంలో ప్రాణాలతో మిగిలిన ద్వారకాపురి ప్రజలు కొందరు దారివేముల అనే ప్రాంతానికి తరలివచ్చి గ్రామాన్ని నిర్మించుకున్నారు. ద్వారకాపురికి చెందిన కొందరు శిల్పులు నేటి దుర్గి ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారు. వారు ఈ ప్రాంతానికి వచ్చిన వెంటనే శతృక్షయం కోరుతూ దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేసి తాము నివసిస్తున్న ప్రదేశానికి దుర్గాదేవి పేరిట దుర్గి అని నామకరణం చేశారు. ఇదంతా యదార్థం అనేందుకు నిదర్శనంగా దుర్గిలో నేటికీ ప్రాచీన దుర్గాదేవి ఆలయం ఉండడం గమనార్హం. దుర్గిలో 15వ శతాబ్దం నాటికి శిల్పుల కుటుంబాల సంఖ్య 300కు చేరినట్లు కొందరి అభిప్రాయం. ఇక్కడ కాకతీయుల కాలంలో క్రీ.శ.1127లో నాగేశ్వర, ఓంకారేశ్వర ఆలయాలు, క్రీ.శ.1160లో వేణుగోపాలస్వామి, క్రీ.శ.1140లో వీరభద్రస్వామి ఆలయాలు స్థానిక శిల్పులచే నిర్మించినట్లు ఆయా శిలా శాసనాలు స్పష్టం చేస్తున్నాయి.



బుద్ధుడు

కళాభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

కాలక్రమంలో శిల్ప కళా పోషకులు కరువై అన్ని చోట్ల క్షీణదశకు చేరింది. రాజులు, రాజ్యాలు అంతరించడంతో శిల్ప కళకు ఈ దుస్థితి దాపురించింది. దీంతో ఎందరో శిల్పులు వృత్తికి స్వస్తిచెప్పి ఇతర వృత్తులను ఆశ్రయించారు. మిగిలిన కొద్దిమంది శిల్పులు మాత్రం వంశపారంపర్యంగా పుణికిపుచ్చుకున్న శిల్పకళను త్యజించలేక శిలలకు ప్రాణంపోసి జీవనయాత్ర సాగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కళను రక్షించి శిల్పుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 1962లో దుర్గిలో శిల్ప కళా శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పింది. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ శిక్షణా కేంద్రంలో మొదటి రెండేళ్లలో ఆరుగురు మాత్రమే శిక్షణ పొందారు. ఆ తర్వాత వందల సంఖ్యలో శిక్షణ పొంది నైపుణ్యం సాధించారు. వీరిలో ఎంతో మంది ఇతర జిల్లాల్లో శిల్ప కళాక్షేత్రాలను నెలకొల్పి శిల్ప కళాభివృద్ధికి తోడ్పడుతున్నారు. శిల్పతయారీలో సూచనలు, సలహాలకి నాగార్జున స్టోన్ క్వారింగ్ వర్కర్స్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ సొసైటీని ఏర్పాటు చేశారు. 1963లో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఇక్కడ శిల్ప కళాకారుల కేంద్రాన్ని నిర్మించింది. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఇచ్చే స్టైఫండ్‌ను రూ.100కు పెంచారు. శిల్పులు వృత్తి నైపుణ్యత సాధించడానికి రీజనల్ డిజైన్ అండ్ టెక్నికల్ డెవలప్‌మెంట్ సెంటర్ (బెంగళూరు) ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహిస్తోంది.



రాధాకృష్ణులు

శిల్పులకు సముచిత సత్కారం

దుర్గి శిల్పాలు సందర్శకులను ఇట్టే కట్టిపడేస్తాయి. 1984లో హైదరాబాద్‌లో వినాయక చవితి సందర్భంగా 'విఘ్నేశ్వర విగ్రహ ప్రదర్శన'లో దుర్గి విగ్రహాలను తిలకించి ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మంత్రముగ్ధులయ్యారు. ఆ తర్వాత కొద్ది కాలానికే ఆయన దుర్గి శిల్ప కళాకేంద్రాన్ని సందర్శించారు. ఎన్టీఆర్‌కు ముందు మాజీ ముఖ్యమంత్రి అంజయ్య కూడా దుర్గి శిల్పుల కళాసేవకు గుర్తుగా శిల్పకళాకేంద్రం ప్రధానాచార్యులు ఈశ్వర భిక్షమాచారిని సత్కరించారు. 1996లో 'స్టోనా 96' పేరిట బెంగళూరులో నిర్వహించిన ప్రపంచ శిల్ప విగ్రహ ప్రదర్శనలో పాల్గొనాలని దుర్గి శిల్పకళాకేంద్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పిలుపురావడం గొప్ప విశేషం. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కూడా దుర్గి శిల్పుల శిల్పకళా ప్రావిణ్యానికి సంబరపడి శిల్పి చెన్నుపాటి శ్రీనివాసాచారిని సన్మానించారు.



శిల్పానికి మెరుగులు దిద్దుతున్న శ్రీనివాసాచారి



తెలుగు తల్లి

సింగరయ్య స్వామి కొండను కాపాడాలి

- అక్రమ క్వారీయింగ్‌పై గ్రామస్థుల ఆందోళన
- ఎండోమెంట్, మైనింగ్ అధికారులకు అల్టిమేటం



సింగరయ్య స్వామి కొండ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న పేరేచర్ల గ్రామస్థులు

మేడికొండూరు డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పేరేచర్ల సమీపంలోని సింగరయ్య స్వామి కొండను కాపాడాలని పేరేచర్ల గ్రామస్థులు డిమాండ్ చేశారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామిగా కొండపై రాతి రూపంలో పూజలందుకుంటున్న సింగరయ్య స్వామి కొండ వద్ద అక్రమ క్వారీయింగ్ వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పేరేచర్ల గ్రామస్థులు శనివారం కొండ దిగువ భాగంలో ఆందోళన చేపట్టారు. కొండ ప్రాంతంలో అక్రమ క్వారీయింగ్‌ను పరిశీలించిన గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొండ చుట్టూ ఇష్టారాజ్యంగా క్వారీయింగ్ చేస్తూ సింగరయ్య స్వామి విగ్రహం సమీపం వరకు క్వారీయింగ్ చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే కొండపైన ఎంతో పవిత్రంగా భావించే జలపాత కొలను ధ్వంసం చేశారని, ఇదే పరిస్థితి కొనసాగితే స్వామి విగ్రహం ప్రమాదంలో పడే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఏకాదశి నాడు సింగరయ్య స్వామి తిరునాళ్ల అత్యంత వైభవంగా జరుగుతుందని, కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరేచర్ల గ్రామస్థులు సింగరయ్య స్వామికి మొక్కుకుంటారని, ప్రస్తుతం అక్రమార్కులు భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా క్వారీయింగ్ చేస్తున్నారని, దీనిని వెంటనే నిలిపి వేయాలని దేవదాయ శాఖ, మైనింగ్ శాఖ అధికారులకు గ్రామస్థులు అల్టిమేటం జారీ చేశారు. లేదంటే తమ ఆందోళనను తీవ్ర తరం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ సభ్యులు పాములపాటి శివన్నారాయణ, మాజీ సర్పంచ్ గడ్డం రాంబాబు, నాయకులు పి.శ్రీనివాస్, రజనీ కృష్ణ, పమిడి అప్పారావు తదితరులతో పాటు చినపలకలూరు గ్రామస్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

- దళారులను నమ్మి మోసపోకండి
- ఎస్పీ సతీష్ కుమార్



గుంటూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ శనివారం తెలిపారు. అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు ఇవ్వమని ఎవరైనా ప్రలోభ పెడితే వారి సమాచారాన్ని డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ మెజర్మెంట్, దేహదారుఢ్య పరీక్షలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 30 నుంచి వచ్చే నెల 22 వరకు జరుగుతాయని ఎస్పీ వెల్లడించారు. అభ్యర్థులు వారికి కేటాయించిన నిర్ణీత సమయాల్లో మాత్రమే పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 9084 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు అర్హత సాధించగా వారిలో 7483 మంది పురుషులు, 1601 మంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్, బయోమెట్రిక్, ఫిజికల్ మెజర్మెంట్, దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించి 1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు ఉంటాయని, వీటిని సంబంధించి విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే అవగాహన కలిగించినట్లు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఒక సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా అందించాలన్నారు.

ఉత్కంఠగా చాంబర్ ఎన్నికలు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన వ్యాపారులు
- ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్.. మొరాయించిన లిఫ్ట్
- సగానికి తగ్గిన పోలింగ్.. అర్ధరాత్రి కూడా కొనసాగిన లెక్కింపు



ఓట్లు వేస్తున్న వ్యాపారులు

గుంటూరు, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): పోటాపోటీ ప్రచారాల మధ్యసాగిన ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల పోలింగ్ శనివారం ఉత్కంఠగా జరిగింది. మాజీ కార్పొరేటర్ యేల్చూరి వెంకటేశ్వర్లు, చాంబర్ మాజీ కార్యదర్శి రంగా బాలకృష్ణ ప్యానల్ మధ్య పోటాపోటీగా ప్రచారాలు సాగాయి. ఈ క్రమంలో చాంబర్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వ్యాపారులు తరలివచ్చారు. వాస్తవానికి ఉదయం 10 గంటలకు ప్రారంభమవ్వాల్సిన పోలింగ్ 11 గంటల తర్వాత ప్రారంభమైంది. జిన్నాటవర్ సెంటర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం వద్దకు వ్యాపారులు ఉదయమే చేరుకున్నారు. ఎన్నికల్లో ఎటువంటి ఆందోళనలు, ఘర్షణలు జరక్కుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కొత్తపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు. చాంబర్ ఎన్నికలకు వచ్చే వ్యాపారుల కోసం తమ సీరియల్ నెంబర్లు, ఓటు స్లిప్పులను అందజేసేందుకు భవనం ఎదుట టెంట్‌లు వేయటంతో కోలాహల వాతావరణం నెలకొన్నది. వ్యాపారులు లిఫ్ట్ ఎక్కాల్సి రావడంతో అది మరమ్మతులకు గురైంది. దీంతో మూడంతస్తులు మెట్లు ఎక్కి పైకి వెళ్లాలంటే వ్యాపారులు ఎంతో ప్రయాసలు పడాల్సి వచ్చింది. ఫలితంగా పోలింగ్ శాతం కూడా తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

అర్ధరాత్రి వరకు సాగిన లెక్కింపు

సుదీర్ఘ చరిత్ర కలిగిన ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 3071 మంది సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. చాంబర్‌కు అనుబంధ సంఘాలలోని వ్యాపారులు కూడా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. కాగా శనివారం జరిగిన ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఉదయం చాంబర్ కార్యవర్గ సమావేశం ఆలస్యం కావడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైనట్లు చాంబర్ సభ్యులు తెలిపారు. మొత్తం 985 ఓట్లు పోలైనట్లు చాంబర్ కార్యదర్శి అన్నాపూర్ణచంద్రరావు తెలిపారు. ఓటింగ్ కూడా రహస్య బ్యాలెట్‌లో జరిగింది. బ్యాలెట్ పత్రాలపై ఓటు వేసేందుకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రంలో ఆరు ప్రత్యేక రహస్య కౌంటర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టగా అది అర్ధరాత్రి వరకు కొనసాగింది. యేల్చూరి, రంగా బాలకృష్ణకు సంబంధించిన ఇరు ప్యానల్స్ ఓట్లను వేర్వేరు చేసే ప్రక్రియకే రాత్రి పది గంటలు దాటింది.

సమసమాజం వస్తుందన్న విశ్వాసంతో సాగాలి

- ప్రొఫెసర్ హరగోపాల్



నరసింహారావు సంస్మరణ సభలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

గుంటూరు సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని పరిణామాలు చోటుచేసుకున్నా న్యాయబద్ధమైన, మానవీయమైన సమసమాజం వస్తుందన్న విశ్వాసంతో ముందుకు సాగాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శనివారం గుంటూరులో జరిగిన ఎస్వీ నరసింహారావు సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. సోవియట్ యూనియన్ కూలిపోయిన తర్వాత ప్రపంచంలోని ఉద్యమాలు కుదుపునకు లోనయ్యాయని అన్నారు. ఆ సందర్భంలో చాలామంది ఉద్యమకారులు నిరాశ పడ్డారని పేర్కొన్నారు. అయితే శ్రమకు, పెట్టుబడికి మధ్య నిరంతరం పోరాటం ఉంటుందని నమ్మిన వాళ్లు మాత్రం ఏ నమ్మకంతో అయితే ఎర్రజెండా పట్టారో అదే నమ్మకంతో ముందుకు సాగారని అన్నారు. భారత దేశ విప్లవ పంథాను ప్రభావితం చేసిన చైనాలో నేడు పరిస్థితి వేరుగా ఉందన్నారు. ఏదో ఒక రోజు అందరూ కలలుకనే సమసమాజం తప్పక వస్తుందని అన్నారు. ఎస్వీ నరసింహారావు తన జీవిత కాలంలో ఉద్యమాలు, ఎన్నో ఆటుపోట్లను చవిచూసినా ఎర్రజెండాను వదలలేదని అన్నారు. అటువంటి విశ్వాసం కలిగిన వాళ్లే నేటి ఎర్రజెండాను, సమసమాజ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తారని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం నేతలు చిలకా చంద్రశేఖర్, సీఎస్ఆర్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోల్‌మాల్

- ఎస్సీ కార్పొరేషన్‌లో అక్రమాలు
- సాంకేతిక సమస్యలతో గోదాముల్లో ఆటోలు
- తుప్పుపట్టిపోతోన్న డ్రెయిన్ క్లీనింగ్ యంత్రాలు
- విజిలెన్స్ విచారణతో వెలుగుచూడనున్న అక్రమాలు



గోడకూలి ధ్వంసమైన ఈ-ఆటో



చెత్త తరలించే ట్రాక్టర్లు

గుంటూరు(విద్య), డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయంలో ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన ఈ ఆటోలు, మెకనైజ్డ్ డ్రెయిన్ క్లీనింగ్ యంత్రాల కొనుగోళ్లలో భారీ అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ నిర్ధారణకు వచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఈ అక్రమాల సెగ తగిలింది. నిరుద్యోగ దళిత యువతకు స్వయం ఉపాధి కోసం గత ప్రభుత్వం ఈ-ఆటోలు, చెత్త తరలించే ట్రాక్టర్లు, మెకనైజ్డ్ డ్రెయిన్ క్లీనింగ్ పరికరాలు కొనుగోలు చేసింది. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ఈ పరికరాలు సాంకేతిక సమస్యలతో పనిచేయడంలేదు. దీంతో అధికారులు వాటిని గోదాములకే పరిమితం చేశారు. తాజాగా ఈ ఆటోలు కొనుగోళ్లపై రాష్ట్రస్థాయిలో విజిలెన్స్ అధికారులు దృష్టి సారించారు. దీంతో అవి చేయవని తేలింది. పనిచేయని పరికరాల విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని అధికారులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో రూ.93.98 కోట్లు వెచ్చించి ఆయా పరికరాలు కొనుగోలు చేశారు. పూణేకు చెందిన కెనటిక్ గ్రీన్‌ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ నుంచి దాదాపు 100కు పైగా ఈ ఆటోలు, మెకనైజ్డ్ డ్రెయిన్ క్లీనింగ్ మిషన్లు జిల్లాకు వచ్చాయి. వీటిలో పదుల సంఖ్యలో సాంకేతిక సమస్యలు తలెత్తి పనిచేయడం లేదు. వాటిని నిల్వ చేసిన గోదాములకు అద్దె చెల్లించలేక కొన్నింటిని జిల్లాకేంద్రానికి తీసుకు వచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ సమావేశ మందిరం పక్కన ఉన్న గోదాముల్లో ఈ ఆటోలు మగ్గుతున్నాయి. వాటిలో అనేకం ఇప్పటికే ధ్వంసమయ్యాయి. సాంకేతిక సమస్యలున్న వాటిని కంపెనీలకు తిరిగిపంపలేదు. రాష్ట్రస్థాయిలో విజిలెన్స్ అధికారులు దర్యాప్తు ప్రారంభించగా అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. మరోవైపు పంపిణీ చేసిన వస్తువులు కూడా ప్రస్తుతం ఎలా ఉన్నాయనే విషయాలపై అధికారులు పరిశీలన చేస్తారని సమాచారం. ఇందులో సూత్రధారిగా ఎస్సీ కార్పొరేషన్‌లో నాడు చక్రం తెప్పిన ఓ ఉన్నతాధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.



ఎస్సీ కార్పొరేషన్ సమావేశ మందిరం పక్కన ఉన్న షెడ్డులో ఈ-ఆటోలు

వేళంకణ్ణి పండగకు ప్రత్యేక రైలు

గుంటూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్టణంలో జరిగే వేళంకణ్ణి పండగకు ప్రత్యేక రైలుని నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు 07125 సికింద్రాబాద్ - వేళంకణ్ణి రైలు ఈ నెల 30వ తేదీన రాత్రి 8 గంటలకు బయలుదేరి నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల మీదగా మరుసటి రోజు రాత్రి 7.30కి వేళంకణ్ణి చేరుకొంటుంది. నం.07126 వేళంకణ్ణి-సికింద్రాబాద్ రైలు జనవరి 1వ తేదీన రాత్రి 10 గంటలకు పైన పేర్కొన్న స్టేషన్ల మీదగా తిరుగు ప్రయాణమై మరుసటి రోజు రాత్రి 10.45కి సికింద్రాబాద్ చేరుకొంటుంది.

అరుణాచలంకు ప్రత్యేక రైలు

నం.07601 సికింద్రాబాద్-విల్లుపురం ప్రత్యేక రైలు జనవరి నుంచి మార్చి నెల వరకు ప్రతీ గురువారం రాత్రి 7.40కి బయలుదేరి నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు మీదగా మరుసటి రోజు ఉదయం 11.50కి తిరువణ్ణామలై(అరుణాచలం), మధ్యాహ్నం 1.05కి విల్లుపురం చేరుకొంటుంది. నం.07602 విల్లుపురం - సికింద్రాబాద్ రైలు ప్రతీ శుక్రవారం సాయంత్రం 4.05కి పైన పేర్కొన్న స్టేషన్ల మీదగా తిరుగు ప్రయాణమై మరుసటి రోజు ఉదయం 9.40కి సికింద్రాబాద్ చేరుకొంటుంది.

డాక్టర్ జగదీష్‌కు బంగారు పతకం

తెనాలి(మారీసుపేట), డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వైద్యరంగంలో అత్యుత్తమ వైద్యసేవలకుగాను తిరుపతికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ గుడారు జగదీష్‌కు బంగారు పతకాన్ని ఐఎంఏ సభ్యులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక బోసురోడ్డులోని ఐఎంఏ తెనాలిశాఖ కార్యాలయంలోని హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ మేజర్ కాకుమాను హళ్ళక్కి స్మారక ఎండోమెంటు గోల్డ్‌మెడల్‌ను జగదీష్‌కు తెనాలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ అనిల్ కుమార్, కార్యదర్శి డాక్టర్ జీ మధు ప్రభాకర్‌బాబు, చందు సాంబశివుడు అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ డాక్టర్ మేజర్ కాకుమాను హళ్ళక్కి పేరున అందిస్తున్న ఈ గోల్డ్ మెడల్‌ను తాను అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలలో వచ్చిన నూతన విధానాలు, చికిత్సలపై వైద్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పావని ప్రియాంక, డాక్టర్‌లు పాటిబండ్ల దక్షిణామూర్తి, చందు సాంబశివుడు, పురుషోత్తం, వేమూరి శేషగిరిరావు తలశిల రాకేష్, తాడిబోయిన మస్తానమ్మ, సాంబిరెడ్డి, కోటి నాగయ్య పాల్గొన్నారు.



డాక్టర్ జగదీష్‌కు బంగారు పతకాన్ని అందజేసిన ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షుడు అనిల్ కుమార్, సాంబశివుడు, మధు ప్రభాకర్‌బాబు, ప్రియాంక తదితరులు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220 99852 07026

రేపు చిన్నకంచెర్ల చేపలచెరువు వేలం

శావల్యాపురం, డిసెంబరు28(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నకంచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మేడిచెరువులో చేపల పెంపకానికి సంబంధించిన బహిరంగ వేలంపాటను ఈనెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో నాలుగుసార్లు వేలంపాట నిర్వహించినప్పటికీ పాటదారులు వేలంపాటలో పాల్గొనేందుకు ఆసక్తి చూపకపోవడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మరోసారి వేలంపాటను నిర్వహిస్తున్నామని అన్నారు.

చోరీ కేసులో యువకుడి అరెస్టు

ఈపూరు, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో యువకుడిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు శనివారం తెలిపారు. ఈపూరుకు చెందిన వృద్ధురాలు గుంటకల పేరమ్మ తనపై దాడి చేసి మెడలో బంగారు నానుతాడు చోరీ చేసినట్లు గ్రామానికి చెందిన కేబుల్ ఆపరేటర్ సాయిరామ్‌పై ఈనెల 24వతేదీన ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు సాయిరామ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపెట్టగా నర్సరావుపేట ఒకటో అదనపు సివిల్ జడ్జి ప్రవశిక 14రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కొప్పుకొండ ఉపసర్పంచ్ పై కేసు నమోదు

వినుకొండటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కొప్పుకొండ ఇన్‌చార్జి పంచాయతీ సెక్రటరీ నామేపల్లి శ్రీనివాసరావుపై దాడి చేసిన నూలి వీరాంజనేయులుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనను న్యాయమూర్తి వద్ద హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు శనివారం తెలిపారు.

పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

బొల్లాపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బండ్లమోటు పోలీసుస్టేషన్‌ను డీఎస్పీ కే నాగేశ్వరరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను, కేసుల సీడీ ఫైల్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఏ బాలకృష్ణకు సూచనలు ఇచ్చారు. రాష్ట్రంలోని మొదటిసారిగా పల్నాడు జిల్లా ఎస్పీ కే శ్రీనివాసరావు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన మీతో మేము కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన వర్టికల్ టీవీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన వెంట రూరల్ సీఐ, ఎస్‌ఐ ఉన్నారు.

ఐనవోలు పోలీసుస్టేషన్‌లో..

నూజెండ్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఐనవోలు పోలీసుస్టేషన్‌ను నరసరావుపేట ఎస్‌డీపీవో కే నాగేశ్వరరావు శనివారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ ప్రాంగణంలో చెట్లు నాటి పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రికార్డులను తనిఖీ చేసి మెరుగైన పోలీసింగ్ విధానంపై సూచనలు చేశారు. కార్యక్రమంలో రూరల్ సీఐ బీ ప్రభాకర్, ఎస్‌ఐ బీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు జరగాల్సిన గ్రీవెన్స్ రద్దు

నరసరావుపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 31వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన ఉన్న కారణంగా సోమవారం జరగాల్సిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం పర్యటన ఏర్పాట్లు, బందోబస్తు పర్యవేక్షించాల్సిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఈ నెల 30న కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

● ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నరేంద్రరెడ్డి

యడ్లపాడు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడులో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. స్థానిక టీటీడీ కల్యాణమండపంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే నరేంద్రరెడ్డి హాజరై మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తమ రక్షణకోసం ఏర్పాటు చేసిన మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల కోసం రూపొందించిన ప్రత్యేక చట్టాలు ప్రధానంగా హిందూ సక్సెషన్ యాక్ట్ 2005 గురించి వివరించారు. గుంటూరుకు చెందిన న్యాయవాది, రిసోర్స్‌పర్సన్ కాళిదాసు సమాన పనికి సమాన వేతనం, లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించే చట్టం, పోక్సో చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఝాన్సీ, ఎంపీడీవో హేమలతాదేవి, ఎస్‌ఐ, న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

మైనింగ్ కంపెనీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ

వినుకొండటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోకనకొండ గ్రామంలో డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత ఆధ్వర్యంలో గ్రానైట్ మైనింగ్ ఏర్పాటుపై స్థానికుల నుంచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం శనివారం చేపట్టారు. వివరాలు పరిశీలిస్తే ప్రకాశం జిల్లా కు చెందిన పెరుమాళ్ల హనుమంతరావు గతంలో గోకనకొండ గ్రామ సమీపంలో సుమారు 13 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. రెండు హెక్టార్లలో మైనింగ్ పనులు చేపట్టేందుకు 2016లో అనుమతి కోసం దరఖాస్తు చేశారు. దరఖాస్తు మేరకు మైనింగ్ పనులు చేపట్టేందుకు ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక ప్రజాభిప్రాయ సేకరణతోపాటు, ఎన్జీవో సంస్థ ప్రతినిదుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. మైనింగ్ పనులు చేపట్టేందుకు ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందకపోవడంతో హనుమంతరావు మైనింగ్ కంపెనీ ఏర్పాటుకు మార్గం సుగుమమైంది. కార్యక్రమంలో పర్యావరణశాఖ డీఈ నజీనబేగం, తహసీల్దార్, ఆర్‌ఐ , ఎస్‌ఐ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్

నరసరావుపేట టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక పెట్లూరివారిపాలెంలో ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల అవుట్‌కమ్ బెస్ట్ ఎడ్యుకేషన్ వర్క్‌షాపు శనివారం ముగిసింది. ఎంఎస్‌హెచ్ అకాడమీ ఆఫ్ రీసెర్చ్ మేనేజింగ్ డైరెక్టర్ టీ రాజసంతోషకుమార్ ప్రధానంగా అవుట్‌కమ్ బెస్డ్ ఎడ్యుకేషన్ సిద్ధాంతాల అమలు గురించి తెలియజేశారు. గ్లోబల్ ప్రామాణికాలకు అనుగుణంగా ఉత్తమ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఉపకారంగా నిలుస్తుందన్నారు. అకాడమిక్ డీన్ ఏ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ఓబీఈ పద్ధతులు, విద్యారంగంలో దీని ప్రాముఖ్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ సీహెచ్ మల్లికార్జున, డిప్లొమా ప్రిన్సిపాల్ కే కృష్ణారెడ్డి, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇండియన్ ఫ్లోర్ బాల్ మహిళా టీమ్‌కు కే-రిడ్జి స్కూల్ ఆతిథ్యం

నరసరావుపేట టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఫ్లోర్ బాల్ మహిళా టీమ్, ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ టీమ్‌కు కే -రిడ్జి విద్యార్థులు ఆతిథ్యం ఇస్తున్నారని ప్రిన్సిపాల్ బర్నబాస్ శనివారం తెలిపారు. ఈ నెల 31 వరకు కొనసాగుతుందని, ఈ టీమ్ కోచ్‌గా ఫ్రిజోజోన్ వ్యవహరిస్తారని అన్నారు. క్యాంపు నాలుగు రోజుపాటు కొనసాగుతుందని, పాల్గొన్న క్రీడాకారులు సింగపూర్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఫ్లోర్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కే-రిడ్జి స్కూల్ విద్యార్థులు అండర్-12 ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ టీమ్‌కు నాగభాను ప్రసాద్, ఉపగణ చౌదరి, అండర్-17 ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ టీమ్‌కు జీ జస్వంత్, జీ వైష్ణవీ ఆడతారన్నారు. నేషనల్ ఫ్లోర్ బాల్ క్రీడలకు కే-రిడ్జి స్కూల్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. సమావేశంలో ఏపీ ఫ్లోర్ బాల్ సెక్రటరీ కేజె జోసెఫ్, జాయింట్ సెక్రటరీ, కే-రిడ్జి స్కూల్ పీడీ తదితరలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొల్లాకు వాస్తవాలు కనపడటం లేదా..?

● మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు మక్కెన మల్లికార్జునరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

వినుకొండ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అబద్దాలు, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు వాస్తవాలు కనిపించకపోవడంలో వింతేమి లేదని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు మక్కెన మల్లికార్జునరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఇటీవల విద్యుత్ చార్జీల పెంపు పేరిట మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విలేకర్ల సమావేశంలో మాట్లాడిన తీరును ఆయన ఖండించారు. విద్యుత్‌చార్జీలు పెంచి, భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, రౌడీయిజం చేసింది ఎవరో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని ఈ సందర్భంగా ఆయన అన్నారు. వైసీపీ పాలనలో పదిసార్లు విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేల కోట్లు భారం మోపిన విషయం మరిచిపోతే ఎలా అని ఆయన ఎద్దేవ చేశారు. ప్రస్తుత చార్జీల పెంపు పైనా అప్పుడే నిర్ణయం తీసుకొని ఎన్నికల కారణంగా వాయిదావేసి ఓడిపోయాక ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. బొల్లా స్థిరాస్తి వ్యాపారం చేశారో లేదా కొన్న భూములకు ఉపాధి హామీ నిధులతో సీసీరోడ్లు వేసుకున్నారో లేదో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికైన అబద్దాలు మానుకోవాలని బ్రహ్మనాయుడుకు హితవు పలికారు.

ప్రముఖ సీనియర్ న్యాయవాది, టీడీపీ బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు పి.సైదారావు మాట్లాడుతూ బ్రహ్మనాయుడు ఘాటురోడ్డు గురించి కొండపై ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం నిర్మాణం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మొదటి నుంచి ఘాట్‌రోడ్డు నిర్మాణంలో తాను ఒక సభ్యుడిని అని మొట్టమొదటిసారిగా వినుకొండ ఘాట్‌రోడ్డుకు రూ.63 లక్షలతో ఒక కిలోమీటరు మేరకు రోడ్డు నిర్మాణం చేపట్టారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ పనులు చేపడతామని మాజీ ఎమ్మెల్యే బొల్లా చెప్పగా అప్పటివరకు కూలీలకు చెల్లించాల్సిన రూ.6లక్షలు ఇచ్చిన తర్వాత మిగతా పనులకు డబ్బులు డ్రాచేసి ఇస్తామని చెప్పి ఇవ్వకుండా నేడు బొల్లా నీతులు చెబుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబునాయుడు రూ.2 కోట్ల నిధులు కేటాయించారని, త్వరలో అందరికీ ఆమోదయోగ్యమైన ఒక కమిటీని ఏర్పాటు చేస్తారన్నారు. ఘాట్‌రోడ్డు నిర్మాణం, కొండపై దేవాలయం తప్పనిసరిగా చేపడతామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ మార్కెట్ నన్నేసా తదితరులున్నారు.

బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మద్దుల వెంకటకోటయ్య



మద్దుల వెంకటకోటయ్యను అభినందిస్తున్న ఆర్ కృష్ణయ్య

వినుకొండ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మద్దుల వెంకటకోటయ్యను నూతనంగా ఎంపిక చేశారు. నూతనంగా ఎంపికైన మద్దుల వెంకటకోటయ్యను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గానికి చెందిన వెంకటకోటయ్య ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అభివృద్ధికి ఎంతో కృషిచేశారని అన్నారు. కరోనా సమయంలో తన సొంత డబ్బులతో ఎంతోమందికి ఆర్థిక సాయం, వేలాదిమందికి అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏపీలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించామని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వై నాగేశ్వరరావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ఇన్‌చార్జి యలగాల నూకానమ్మలతోపాటు నేతలు వరప్రసాద్, ఆదిశేషు, మల్లేష్, లక్ష్మన్, జగన్నాదం తదితరులు ఉన్నారు.

చిలకలూరి పేటలో..

చిలకలూరిపేట: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన మద్దుల వెంకట కోటయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని వైఎస్సార్ కాలనీలో వెంకట కోటయ్యను పలు ప్రజాసంఘాల వారు ఘనంగా సత్కరించారు. సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఈ పదవికి తనను నియమించినందుకు వెంకట కోటయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు

● జనసేన నాయకుడు నిశ్శంకరరావు శ్రీనివాసరావు

ఈపూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి నిశ్శంకరరావు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొచ్చెర్ల, కొత్తనెల్లూరు గ్రామాల్లో అల్పపీడనం ప్రభావంతో కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తారన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు పొనపాల నరసయ్య, ఉపాధ్యక్షుడు నిశ్శంకరరావు అంకారావు, వేమా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అసిస్ట్ డైరెక్టర్ రంగారావుకు గౌరవ డాక్టరేట్

చిలకలూరిపేట డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక సేవాసంస్థ అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు సేవారంగంలో అవిశ్రాంతంగా 50 సంవత్సరాలుగా విశేష రీతిలో సేవలను అందించినందుకు గాను సౌత్ వెస్ట్రన్ అమెరికన్ యూనివర్సిటీ వారు శనివారం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరిగిన కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అడిషనల్ చీఫ్ సెక్రటరీ రాజ్‌కుమార్, చెన్నై ఎన్ఐ ఎస్‌టీ డైరెక్టర్ నటరాజన్, సెవాయ్ సంస్థ సెక్రటరీ గోవిందరాజులు చేతులమీదుగా రంగారావు గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్లు జే కృష్ణహరీష్, ఎం విష్ణుప్రియ, ఎంఎస్‌ఆర్ మూర్తి, డిప్యూటీ డైరెక్టర్లు టీ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్‌పీ కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

నూజెండ్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎన్ఎస్‌పీ కాలువలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు ఎన్ఎస్‌పీ అధికారులకు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లకు శనివారం విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఎన్ఎస్‌పీ కార్యాలయం వద్ద రైతులు ఇప్పటి వరకు ఎన్ఎస్‌పీ కాలువలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో కాలు వలపై కనీసం నడిచేపోయేందుకు కూడా దారులు లేకుండా కంప చెట్లు పెరిగాయని, సాగునీరు చివరి భూములకు అందేవిధంగా చూడాలని రైతులు కోరారు. కార్యక్రమంలో త్రిపురాపురం డీసీ గంగినేని రాఘవ, ములకలూరు డీసీ బుల్లీశ్వర రెడ్డి, ఐనవోలు డీసీ బుజ్జి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శృంగేరీ శంకర మఠంలో పారాయణాంజలి

నరసరావుపేట టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీశృంగేరి శంకర మఠంలో శనివారం శాంకర భాష్య పారాయణాంజలి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శంకరాచార్య పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జనసేన రాష్ట్ర కార్య దర్శి సయ్యద్ జిలానీ, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, భక్తులు పాల్గొన్నారు.

యడవల్లి భూముల సమస్యను పరిష్కరించాలి

చిలకలూరిపేట డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): యడవల్లిలో దళిత రైతుల భూముల సమస్యను తక్షణం పరిష్కరించి న్యాయం చేయాలని శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో అధికారులకు రైతులు వినతిపత్రం అందజేశారు. అన్యాక్రాంతమైన తమ భూములను తమకు ఇప్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట తహసీల్దార్ హుస్సేన్ మాట్లాడుతూ సదస్సులో అందించిన అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరలో పరిష్కరించాలని తెలిపారు. అధికారులకు వివిధ సమస్యలపై ఐదు అర్జీలు అందాయి. ఆర్‌ఐ రమీజా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ఎర్రమాసు రవి తదితరులు పాల్గొన్నారు.

● **బొల్లాపలి** : మండలంలోని గరికపాడు గ్రామంలో శనివారం రెవెన్యూ గ్రామ సభను తహసీల్దార్ ఏ సుధాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే నిర్ణీత కాలంలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

● **పిచికలపాలెం(శావల్యాపురం)**: మండలంలోని పిచికలపాలెం సచివాలయంలో రెవెన్యూ గ్రామసభను శనివారం నిర్వహించారు. తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ రీసర్వేలో నమోదైన తప్పులను, భూవివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. గ్రామసభలో 38మంది రైతులు సవరణలకు దరకాస్తులు చేసుకొన్నట్లు తెలిపారు.

హృదయపూర్వక శుభాకాంక్షలు
13వ అదనపు జిల్లా కోర్టు ఏజీపీగా నియమితులైన శ్రీ కె. సీతారామాంజనేయులు గారు
నరసరావుపేట మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులైన
దేశిరెడ్డి మల్లారెడ్డి
13వ అదనపు జిల్లా కోర్టుకు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన శ్రీ కె. సీతారామాంజనేయులు గారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ... మీ
గుండా సురేష్ బాబు న్యాయవాది
వి. చిత్రమాని న్యాయవాది
సిహెచ్. నాగేశ్వరరావు న్యాయవాది
దేశిరెడ్డి చిన్నపరెడ్డి న్యాయవాది
దాసరి ఉదయ్ శ్రీ న్యాయవాది
పాశం కోటి నాగయ్య న్యాయవాది

SANTOOR సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN
అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్రస్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.
మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-
EVENT SPONCERED BY
శారదాంబ జ్యూయలర్స్
ప్రొ॥ నాగసరపు సుబ్బరాయగుప్త
మెయిన్ రోడ్, నరసరావుపేట. ఫోన్: 08647 - 222119
నరసరావుపేటలో ముగ్గుల పోటీ జరిగే కేంద్రం : యస్.యస్.యన్. కళాశాల ప్రాంగణం పల్నాడు రోడ్, నరసరావుపేట
తేది మరియు సమయం : ది. 04-01-2025 శనివారం ఉదయం 9-00 గంటలకు ముగ్గుల పోటీ ప్రారంభమగును.
నిబంధనలు :
◆ మహిళలు మాత్రమే పాల్గొనాలి.
◆ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
◆ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి
◆ ముగ్గు రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి.
◆ ముగ్గు వేయడానికి గరిష్ట సమయం 90 నిమిషాలు
యవ్వనపు చర్మ రహస్యం SANTOOR
గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, తెనాలి కేంద్రాలలో జరుగు ముగ్గుల పోటీలలో పాల్గొనదలచిన మహిళలు 99854 03281, 99854 11219 నెంబర్లకు ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు (ఆదివారం మినహా) ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు.

DIGSEL సెల్సియా ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS SCAN & BUY TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner
ఎటువంటి పంటలకైనా క్రాఫ్ట్ వారి పెర్‌ఫెక్ట్
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు.
ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148

గుంటూరు, తెనాలి , నరసరావుపేట, బాపట్ల లలో ముగ్గులపోటీ జరుగు కేంద్రాలు తేది మరియు సమయం వివరములు

గుంటూరు	తెనాలి :	నరసరావుపేట	బాపట్ల :
ఎన్‌టిఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్ గుంటూరు	శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం బోస్ రోడ్, తెనాలి	యస్.యస్.యన్. కళాశాల ప్రాంగణం పల్నాడు రోడ్. నరసరావుపేట	బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వెనుక రోడ్డు ఫైర్ స్టేషన్ నుండి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళేరోడ్డు , బాపట్ల
ది. 05-01-2025 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	ది. 05-01-2025 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	ది. 04-01-2025 శనివారం ఉదయం 9-00 గంటలకు	ది. 6-01-2025 సోమవారం ఉదయం 9-00 గంటలకు